

2లో

అగ్నివీర్ ఇంటర్వ్యూ ఉంది

అబుదాబి నుంచి రప్పించండి



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 25, జులై 2026 16 పేజీలు

చినుకు రాల్తలేదు

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా వినిపించే సామెతల్లో ..“ఏరు ముందా.. ఏకాదశి ముందా“.. అనేది ప్రత్యేకమైనది. ఆషాఢం, మాసంలో కురిసే వర్షాలతో చెరువులు, వాగులు, ఏరులు నిండిపోయి వ్యవసాయ పనులు ఊపందుకునే కాలాన్ని సూచిస్తూ ఈ సామెత పుట్టింది. సాధారణంగా ఏకాదశి సమయానికి ముందే ఏరులు, వాగులు నీటితో కళకళలాడతాయని పెద్దలు చెప్పుకొచ్చారు. అయితే ఈ ఏడాది పరిస్థితులు చూస్తుంటే సామెత అర్థమే మారిపోయిందా అనే చర్చ సాగుతోంది. ఏరు ముందా.. ఏకాదశి ముందా అంటే ఈసారి ఎల్‌నినో ప్రభావంతో మారిన వాతావరణం తో సామెతే తలకిందులైందన్నట్లు భావిస్తున్నారు.

2లో



నేడే తొలి ఏకాదశి

ఈ ఏడాది ఏకాదశే ముందు..

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం

సింగరేణి పరిరక్షణ కోసం సమరశంఖం

అదానీ, అంబానీలకు అప్పగించే కుట్రలు సాగనివ్వం...

కూనంనేని సాంబశివరావు

కార్మికుల కవాతుతో ఐక్యత చాటిన ఏఐటీయూసీ

2లో



గోదావరిఖని, ప్రభాతఃవార్త; సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణిపై ప్రైవేటీకరణ శక్తుల కన్ను పడిందని, అదానీ, అంబానీలకు అనుకూలంగా విధానాలు సాగుతున్నాయని ఆరోపించారు. గోదావరిఖని జీఎం కార్యాలయ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సింగరేణి కార్మికుల కవాతు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



ఆయిల్ ఫామ్ సాగును

2లో

మరింతగా పెంచాలి..

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం, నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసు కున్నారు. రైతువేదికల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు.

అగ్నివీర్ ఇంటర్వ్యూ ఉంది
అబుదాబి నుంచి రప్పించండి

సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన యువకుడి తల్లి
గల్ఫ్ యజమాని వదిలిపెడితేనే... సైనికుడిగా అవకాశం
వీసా రద్దు, వాపస్ పంపడానికి రూ1.08 లక్షల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భారత సైన్యం నిర్వహిస్తున్న ఖిఅగ్నివీర్ఖి రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఎంపిక ప్రక్రియలో పాల్గొనేందుకు వీలుగా తన కుమారుడిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబి నుంచి అత్యవసరంగా స్వదేశానికి రప్పించాలని కోరుతూ ఓ తల్లి ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి ని ఆశ్రయించారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి చెందిన కొపర్తి అభిలాష్ జగిత్యాలలోని లైసెన్సు కలిగిన ఒక గల్ఫ్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా టూరిస్ట్ వీసాపై ఈ నెల 8న ముంబయి నుంచి అబుదాబి కి వెళ్లారు. అనంతరం ఈ నెల 13న అతనికి ఎంప్లాయిమెంట్ వీసా జారీ అయింది. ఇదే సమయంలో భారత సైన్యం నిర్వహిస్తున్న ఖిఅగ్నివీర్ఖి రిక్రూట్‌మెంట్ ర్యాలీ లో భాగంగా నిర్వహించే ఫిజికల్ స్క్రీనింగ్ (దేహదారుఢ్య పరీక్ష) కు షార్ట్‌లిస్ట్ అయినట్లు అతనికి ఈ నెల 14న ఇమెయిల్ అందింది.అయితే, ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ యాజమాన్యం 4,100 యూఏఈ దిర్హాములు (సుమారు 1.08 లక్షలు) జరిమానా చెల్లించి వీసా రద్దు చేస్తేనే భారత్‌కు పంపిస్తామని షరతు విధించిందని, రిక్రూటింగ్ ఏజెంట్ కూడా అదే విషయాన్ని చెబుతున్నాడని అభిలాష్ తల్లి సుమలత వాపోయారు. తన కుమారుడు అగ్నివీర్ ఎంపిక



ప్రక్రియలో పాల్గొనేందుకు వీలుగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని అతడిని అత్యవసరంగా అబుదాబి నుంచి స్వదేశానికి రప్పించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్‌లో నిర్వహించిన ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి లో వినతిపత్రం సమర్పించారు.తన కుమారుడు భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనే చిరకాల స్వప్నం నెరవేరేలా సహాయం చేయాలని సుమలత, ఖిసీఎం ప్రజావాణిఖి స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన, పేద కుటుంబానికి చెందిన యువకుడికి తగిన సహాయం అందించి అత్యవసరంగా స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (జీఏడీ)కి లేఖ రాశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి బాధిత కుటుంబానికి మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ గంగుల మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగును
మరింతగా పెంచాలి....

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించాలి....
కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం, నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసుకున్నారు. రైతువేదికల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న, సాగుకు ఆసక్తి ఉన్న రైతుల వివరాలు తయారు చేయాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని.. సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోనే ఆయిల్ ఫామ్ నర్సరీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల తోటల వద్దకు సాగుకు ఆసక్తి ఉన్న వారిని తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏఈవోలకు 25 ఎకరాల చొప్పున టార్గెట్ నిర్దేశించి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు మరిన్ని మొక్కలు తెప్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 767 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని .. అందులో 474 ఎకరాలకు సంబంధించిన రైతులు.. 90 శాతం సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 20 చెల్లించారని అధికారులు.. కలెక్టర్ కు వివరించారు. ఇప్పటివరకు 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. మరో 170 ఎకరాల్లో త్వరలోనే మొక్కలు నాటించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట కోతకు రాగా 850 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు వివరించారు. ఒక్కో టన్నుకు రూ.23,783 చెల్లిస్తున్నామని ,వారం రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు నీటిని అందించేందుకు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి పరిరక్షణ కోసం సమరశంఖం

అదానీ, అంబానీలకు అప్పగించే కుట్రలు సాగనివ్వం.
కూనంనేని సాంబశివరావు
కార్మికుల కవాతుతో ఐక్యత చాటిన ఏఐటీయూసీ

గోదావరిఖని, ప్రభాతఃవార్త; సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణిపై ప్రైవేటీకరణ శక్తుల కన్ను పడిందని, అదానీ, అంబానీలకు అనుకూలంగా విధానాలు సాగుతున్నాయని ఆరోపించారు.గోదావరిఖని జీఎం కార్యాలయ మైదానంలో శుక్రవారం నిర్వహించిన సింగరేణి కార్మికుల కవాతు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 80 ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచిందని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు.కొత్త గనుల కేటాయింపులో కేంద్రంపై విమర్శలుసింగరేణికి కొత్త బొగ్గు గనులు రాకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని కూనంనేని విమర్శించారు. బొగ్గు రంగంలో ప్రైవేటీకరణకు ప్రోత్సాహం ఇచ్చే విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలకు నష్టం జరుగుతోందన్నారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.31 డిమాండ్లపై సమ్మెకు సిద్ధం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 31 డిమాండ్లతో యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల 28న చర్చలు జరగనున్నాయని, చర్చలు విఫలమైతే ఆర్ఎలోసీ నుంచి ఫెయిల్యూర్ రిపోర్టు తీసుకుని ఆగస్టు 15 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని ప్రకటించారు. సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు.మాదిరెడ్డి భాస్కర్‌రావుకు నివాళులుకార్మికుల కవాతుకు ముందు అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్‌రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జీఎం కాలనీ మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆర్‌జీ1, ఆర్‌జీ2, ఆర్‌జీ3 ప్రాంతాల నుంచి కార్మికులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఏఐటీయూసీ నాయకుల హాజరుమడ్డి ఎల్లాగౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. వై.వి.రావు, వీరభద్రం, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, గంధం సాంబశివరావు, మందల రాంచంద్రారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో కళాకారులు ఎజ్జు రాజయ్య, చీకటి అంజన్న, వై. లెనిన్ కార్మిక గేయాలు ఆలపించారు. ఆర్‌జీ1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను కార్యక్రమానికి ఆహ్వానం పలికారు.



ఈ ఏడాది
ఏకాదశే ముందు..

నేడే తొలి ఏకాదశి
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా వినిపించే సామెతల్లో ..“ఏరు ముందా.. ఏకాదశి ముందా“.. అనేది ప్రత్యేకమైనది. ఆషాఢం, మాసంలో కురిసే వర్షాలతో చెరువులు, వాగులు, ఏరులు నిండిపోయి వ్యవసాయ పనులు ఊపందుకునే కాలాన్ని సూచిస్తూ ఈ సామెత పుట్టింది. సాధారణంగా ఏకాదశి సమయానికి ముందే ఏరులు, వాగులు నీటితో కళకళలాడతాయని పెద్దలు చెప్పుకొ చ్చారు. అయితే ఈ ఏడాది పరిస్థితులు చూస్తుంటే సామెత అర్థమే మారిపోయిందా అనే చర్చ సాగుతోంది. ఏరు ముందా.. ఏకాదశి ముందా అంటే ఈసారి ఎల్‌నీనో ప్రభావంతో మారిన వాతావరణంతో సామెతే తలకిందులైందన్నట్లు భావిస్తున్నారు. ఈసారి ఆషాఢ ఏకాదశి వచ్చేసినా అనేక ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. కొన్ని చోట్ల మాత్రమే భారీ వర్షాలు నమోదవగా, మరికొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ఫలితంగా చెరువులు, కుంటలు, వాగులు పూర్తి స్థాయిలో నిండలేదు. దీంతో “ఏరు ముందా.. ఏకాదశి ముందా“ అనే సామెతకు భిన్నంగా ..“ఏకాదశి ముందొచ్చింది.. ఏరు వెనుక బడింది“.. అనే పరిస్థితి కనిపిస్తోందని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ పరిస్థితులకు ప్రధాన కారణాల్లో ఎల్‌నీనో ప్రభావం ఒకటి. పసిఫిక్ మహాసముద్ర జలాల ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణ చక్రం ప్రభావితమవుతుంది. దీనివల్ల భారత ఉపఖండంలో నైరుతి రుతుపవనాల తీరు మారుతూ వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడుతున్నాయి. ఒక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తే, మరో ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉమ్మడి జిల్లాల్లోని రైతులు ఇప్పటికే వరి, పత్తి, మిర్చి సాగుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోతే విత్తనాలు మళ్లీ వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. చెరువుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది.వ్యవసాయ రంగ నిపుణులు మాత్రం రైతులు ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. జూలై చివరి వారంతో పాటు ఆగస్టులో వర్షాలు పుంజుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ పంటల నిర్వహణ చేపట్టాలని సూచిస్తున్నారు. ఒకప్పుడు ప్రకృతి చక్రాన్ని అంచనా వేసేందుకు సామెతలు మార్గదర్శకంగా ఉండేవి. కానీ ప్రస్తుతం వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నీనో వంటి ప్రభావాలతో ప్రకృతి స్వభావం మారుతోంది. అందుకే ఈ ఏడాది రైతుల నోట ..“ఏరు ముందా.. ఏకాదశి ముందా“.. అనే సామెత మళ్లీ వినిపిస్తున్నా, దాని వెనుక భావం మాత్రం మారిపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సామెతల్ని సైతం సవాల్ చేస్తున్న వాతావరణ మార్పులు..

ఒకప్పుడు ఏకాదశి నాటికి నిండుకుండలా కనిపించే ఏరులు, చెరువులు ఈసారి అనేక ప్రాంతాల్లో ఖాళీగా కనిపించడం ప్రకృతి మారుతున్న తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. “ఏరు ముందా.. ఏకాదశి ముందా“ అనే సామెతను గుర్తుచేసుకుంటూ రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డిఎస్పి ఎదుల్ల కిషోర్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

హనుమకొండలోని ఏ ఆర్ మిలీనియం హాలులో బిఆర్ఎస్ మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య తమ్ముని కుమార్తె వేదిత నిశ్చితార్థం వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ములుగు జిల్లాలో పనిచేస్తున్న డిఎస్పి ఎదుల్ల కిషోర్ కుమార్ తమ్ముని కుమారుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం, కోడం స్వామి, జిలకర మోహన్, పూరెల్ల మల్లికార్జున్, ఎద్దుల్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోతున్న నూతన వధూవరులను ఆశీర్వదించారు.



బీజేవైఎం మెట్ పల్లి పట్టణ కార్యవర్గం నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు గోపనవేణి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన పట్టణ కార్యవర్గాన్ని శుక్రవారం ప్రకటించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువతను పార్టీ సిద్ధాంతాలకు చేరువ చేయడం, ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేయడం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా భీమనాతి విజయ్ కుమార్, గుండవెని శేఖర్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా అనసూయ నరసింహ చారి, శంభోజి వివేక్, కనికారపు ప్రవీణ్, మారగాని నవీన్లకు బాధ్యతలు అప్పగించారు. కోశాధికారిగా లోకిని గణేష్ను నియమించారు. కార్యదర్శులుగా బండి నరసింహులు, పోగుల భరత్, లోకిని సంజీవ్, మారంపల్లి సదానందంలను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా సల్ల మనోజ్, బండి మణిదీప్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు గోపనవేణి రమేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

ఇబ్రహీంపట్నంలో అదనపు కలెక్టర్ పర్యటన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామ శివారులో నిర్మించిన వాటర్‌గ్రిడ్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ శుక్రవారం పరిశీలించారు. వాటర్ ప్లాంట్‌లో నీటి సరఫరా విధానం, నీటి నాణ్యత, పరిమాణం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని ఎర్డండి గ్రామంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ప్లాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జగిత్యాల జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ జానకి, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్, ఎంపీఓ రామకృష్ణ రాజు, సర్పంచులు కల్లెడ గంగాధర్, పుప్పాల లక్ష్మి, డబ్బా ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, పుప్పాల మహేష్, కారోబర్ రతన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త బయట వేస్తే అపరాధ రుసుము

మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక స్వీట్ హౌస్ ఒక కిరాణా దుకాణం యాజమాన్యాలు తమ వ్యాపార సంస్థల చెత్తను రోడ్డుపై వేయడం గుర్తించారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయా రెండు వ్యాపార సంస్థలకు రూ.1,000 చొప్పున అపరాధ రుసుము విధించారు. వ్యాపారులు తమ దుకాణాల నుంచి వచ్చే చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనానికే అందజేయాలని కమిషనర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు కె. కిరణ్, దొడ్డ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలి

జువ్వాడి నర్సింగ్ రావు, మానాల మోహన్ రెడ్డి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: సర్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అలాగే కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో నిర్వహించిన బి ఎల్ ఏ,సూపర్‌వైజర్ల సమీక్ష సమావేశానికి సర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు లు హాజరై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ, సర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం ప్రతి బి ఎల్ ఏ, సూపర్‌వైజర్ బాధ్యత అని అన్నారు. సమన్వయంతో పనిచేస్తూ నిర్దిష్ట గడువులోగా ప్రక్రియను పూర్తి చేసి ప్రతి అర్హ ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సర్ ప్రక్రియను



వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రక్రియను విజయవంతం చేయాలని బి ఎల్ ఏ, సూపర్‌వైజర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియను తమ పరిధిలో వంద శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అజేయ్, కోఆప్షన్ సభ్యుడు మాధవ రెడ్డిలను జువ్వాడి నర్సింగ్ రావు, మానాల మోహన్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి ఎల్ ఏ, సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

మహిళలు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ ప్రవీణ్ కుమార్.



మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల కోసం సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గొరుమంతుల ప్రవీణ్ కుమార్ అన్నారు.మండలంలోని వేంపేట గ్రామంలో శుక్రవారం మహిళా గ్రామసభ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళా సాధికారత,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు.మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడం,పొదుపు అలవాటు పెంచుకోవడం, కుటుంబ ఆర్థికాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. గ్రామ మహిళల సమస్యలను తెలుసుకొని,వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ మహిళలకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరుతూ మొక్కలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు,ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్,వార్డు సభ్యులు చంద్రచారి, దశకంఠరాజు,నల్ల రాజశేఖర్,గోరుమంతుల రఘు,శ్రీరాముల పద్మ, బక్కి సోని,బీర్కుల మోనిక,మహిళా సంఘాల సీసీ సురేఖ,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం



మెట్‌పల్లి, కల్చరల్ (ప్రభాతవార్త): పెద్దాపురం ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం శుక్రవారం మెట్‌పల్లిలో అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణలు, హరినామ సంకీర్తనల నడుమ రథయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమైన రథయాత్ర వెంకటరెడ్డి గార్డెన్ వరకు భక్తిశ్రద్ధలతో సాగింది. రథాన్ని భక్తులు ఉత్సాహంగా లాగుతూ "జై జగన్నాథ్" నినాదాలతో పట్టణ వీధులను మార్మోగించారు. ఇస్కాన్ భక్తుల భజనలు, కీర్తనలు యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు,



మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, బీజేపీ నాయకుడు సురభి నవీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కొమిరెడ్డి లింగారెడ్డి తదితరులు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హారతి సమర్పించారు. జగన్నాథ స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఇస్కాన్ భక్తులు హాజరై రథయాత్రలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం వెంకటరెడ్డి గార్డెన్‌లో హరినామ సంకీర్తన, ఆధ్యాత్మిక ప్రవచనం, మహా హారతి, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ మహోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు నరహరి ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, జగన్నాథ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.

పంచాయతీ రాజ్ డిఈఈ అన్వర్ కు సన్మానం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మెటుపల్లి పంచాయతీరాజ్ డిఈఈ గా బాధ్యతలు చేపట్టిన అన్వర్ ని శుక్రవారం పట్టణంలోని పంచాయతీ రాజ్ కార్యాలయంలో బీజేపీ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి,గడ్డం రాజరెడ్డి,వేముల రవి,గూటి దేవయ్య, కాంట్రాక్టర్స్ ఎర్ర భూమయ్య,కోప్పెల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభల ద్వారా రీసర్వే పనులు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్. బి. యస్. లత

మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. మండలంలోని తోంబారావుపేట్ గ్రామంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ బి స్ లత ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని,



ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వేరీ సర్వే నందర్భంగామండలంలోని తొంబర్రావు పేట, గ్రామాల్లో భూముల రీసర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు నిర్వహించారు.భూమి రీ సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా సర్వే అండ్ బౌండరీ యాక్ట్ , 1923 గురించి, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు , సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి రీసర్వే ద్వారా భూముల హక్కులకు శాశ్వత భద్రత

రైతులు పూర్తి సహకారం అందించాలి

సంగెం గ్రామంలో భూ భారతి రీసర్వే అవగాహన సదస్సుజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీసర్వే కార్యక్రమం శుక్రవారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వే ద్వారా గ్రామంలోని అన్ని భూములను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మ్యాపులను రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు చురుకుగా పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూ భారతి రీసర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దును శాశ్వతంగా నిర్ధారిస్తారు. అనంతరం గ్రామ కంఠంలోని ప్రతి ఇంటిని ఆధునిక సర్వే పరికరాల ద్వారా మళ్లీ కొలిచి పాయింట్లు నమోదు చేసి, గ్రామంలోని ఇళ్ల సరిహద్దులను ఖరారు చేస్తారు. తదుపరి దశలో ప్రభుత్వ



భూముల సరిహద్దులను గుర్తించి సర్వే నిర్వహిస్తారు. ఇందులో ప్రభుత్వానికి చెందిన చెరువులు, కాలువలు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, పోరంబోకు భూములు, ఇతర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ఖచ్చితంగా మ్యాపింగ్ చేసి నమోదు చేస్తారు.గ్రామ సరిహద్దు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టా భూముల రీసర్వే ప్రారంభమవుతుందన్నారు. ఇందుకోసం ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం 9(1) నోటీసు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారు. నోటీసులో పేర్కొన్న తేదీ సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద హాజరుకావాలని సూచించారు. సర్వే సమయంలో రైతు ప్రస్తుతం అనుభవిస్తున్న భూమి ఆకృతి, హద్దులు, మూలల పాయింట్లు, భూమి యొక్క వాస్తవ స్థితిని ఆధునిక సర్వే పరికరాల సహాయంతో నమోదు చేసి, ఖచ్చితమైన కోఆర్డినేట్లతో కొత్త డిజిటల్ మ్యాపులు రూపొందిస్తారు. రైతులు గ్రామ సరిహద్దు నిర్ణయించే సమయంలో, తమ భూముల సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండి, తమ భూమి హద్దులను స్పష్టంగా చూపించి సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతోనే భూ భారతి రీ సర్వే కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై భూ భారతి రీసర్వేపై పూర్తి అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు. భూములపై భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించి, ప్రతి భూయజమానికి స్పష్టమైన హక్కులు కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. సంగెం గ్రామంలో పంచాయతీ భవనం, వివో భవనం, డ్రైనేజీ ల నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్ కుమారస్వామి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు ఎస్పీ చేతన్ నితిన్

కథలాపూర్, ప్రభాతవార్త :

కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా స్వీకరించి, చట్టపరంగా వెంటనే స్పందించాలని ఆదేశించారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరించాలని, మహిళల భద్రతకు



ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, గ్రామాలు, పట్టణాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, రాత్రి పూట పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు..ఈ తనిఖీలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, ఎస్.ఐ రవి కిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన సభ్యులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



కేటీఆర్ జన్మదిన్ని సందర్భంగా పచ్చని ప్రకృతికి అంకితమైన సేవ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో కొనసాగుతున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో పోరుమల్ల గ్రామ శివారులోని పవిత్ర శివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడ్డారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధ్యక్షులు బట్టు గోపి మాట్లాడుతూ పుట్టిన రోజు అంటే కేవలం కేక్ కట్ చేయడం మాత్రమే కాదని, భూమాత ఒడిలో ఒక మొక్కను నాటి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని భవిష్యత్తును బహుమతిగా అందించడం కూడా మన బాధ్యతన్నారు. మేడిపెల్లి లో సర్పంచ్ మకిలి దాను ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి తేజ, జగిత్యాల జిల్లా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధ్యక్షులు గోపి, గౌరవ సలహాదారులు మజీద్, కోఆర్డినేటర్ నందు, కట్లకుంట గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు భూమయ్య, రాజిరెడ్డి, శేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

365 మంది విద్యార్థులతో గడి పాఠశాల అభివృద్ధి

ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజుకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ (గడి కల్లూరు రోడ్) ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజును మండల విద్యాధికారి గంగుల నరేశం ఘనంగా సన్మానించారు.ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తూ 161 మంది నూతన విద్యార్థులను చేర్పించి, పాఠశాల విద్యార్థుల సంఖ్యను 365కు పెంచడం పట్ల మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఎస్. జోష్ణ,మార్గం రాజేంద్ర ప్రసాద్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రణధీర్, నరసింహమూర్తి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



తెలంగాణ ఐటి రంగంలో బలోపేతానికి నాంది కేటీఆర్

-ఐటి రంగంలో దేశంలో రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలిపిన కేటీఆర్

-మానుకోటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో కేక్ కటౌచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటిస్థానంలో నిలిపిన ఘనత కేటీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బిఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లడానికి కేటీఆర్ జిల్లాకు నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ అమలు చేసిన పథకాలను స్మరించుకున్నారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడం కాయం అన్నారు. కేటీఆర్ చేస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, ముత్యం వెంకన్న, జెర్రిపోతుల వెంకన్న, అశోక్, మార్నేని రఘు, సుధామోహన్, రాము, కర్పూరపు గోపి, జగన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జీవనశైలి సమతుల్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24 ప్రభాతవార్త :



"ఆహారం, జీవనశైలి, భావోద్వేగాలు, నిద్రసమతుల్యంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది. సహజ జీవన విధానాన్ని అలవర్చుకుని, వైద్యుల అవసరం లేకుండానే ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో జీవించడమే ప్రకృతి వైద్యసారాంశం" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయు స్వర్ణోత్సవాల సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో, విశ్రాంత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆచార్యులు ఆచార్య జి.రామేశ్వరం సారథ్యంలో హనుమకొండలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ నేచురోపతి లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ 8వ వార్షికోత్సవం, నేచురోపతి పరిశోధన గ్రంథవ్యాస సూచికల ఆవిష్కరణ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు ఆచార్య సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఆచార్య టి.యాదగిరిరావు విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరి రావు మాట్లాడుతూ, ఆచార్య జి.రామేశ్వరం సేవాభావం, పరిశోధనా దృక్పథం ఆదర్శప్రాయమని కొనియాడారు. డా.జి.పి. ప్రసాద్ హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఇన్‌చార్జి డైరెక్టర్ డా.జి.పి. ప్రసాద్ మాట్లాడుతూ, ఆచార్య రామేశ్వరం సేకరించిన ప్రకృతి వైద్యానికి సంబంధించిన పుస్తకాలు, పరిశోధనా వ్యాసాలు, జర్నళ్లు, గ్రంథాలు అత్యంత అరుదైనవని అన్నారు. ఆచార్య జి.రామేశ్వరం మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంతో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య సంజీవ్, కాకినాడ నేచర్ క్యూర్ సెంటర్‌కు చెందిన డా.వి.గోపి డా.రాజాబౌజి, డా.అంపశయ్య నవీన్, డా.ధనలాల్ షిండ్రే, డా.అవధేశ్ కుమార్ మిశ్రా, డా.జి.విజయలక్ష్మి, డాక్టర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో సవాళ్లను అధిగమించాలి

పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి

సీఎస్ సంజయ్ జానూ, కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష

సుమారు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు సంపూర్ణ మద్దతు అందించాలని సీఎస్ సంజయ్ జానూ ఆదేశించారు. దాదాపు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కేవలం వరికే కాకుండా పత్తి సహా దాదాపు 20 పంటలకు ఎంఎస్పీ అమల్లో ఉందని తెలిపారు. మార్కెట్ ధర తగ్గితే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు స్పష్టం చేసి, వారి అపోహలను తొలగించాలని ఆదేశించారు. కూరగాయలు మరియు ఇతర అనుకూల పంటల సాగు వల్ల ఆదాయం తగ్గదని, కొన్నిసార్లు ఎక్కువ లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 నాటికి మొదటి జత, ఆగస్టు 30 నాటికి రెండో జత ఏకరూప దుస్తులను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాధారణ వస్త్రాల సరఫరా 100శాతం పూర్తి కాగా, నీలం రంగు వస్త్రాలు 40శాతం మాత్రమే వచ్చాయని తెలుసుకుని.. జూలై 30 నాటికి మిగిలినది పూర్తిచేసి కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావం, పంటల మార్పిడి మరియు ఎంఎస్పీపై రైతు వేదికలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి మరియు విద్యా, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిరండి

-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

బయ్యారం,ప్రభాతవార్త,జూలై24:



నేడు కొత్తగూడెంలో జరిగే స్కాలర్‌షిప్ బకాయిల రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిరావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాక వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల హక్కుల సాధనలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో కమ్మవారి కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం నిర్వహిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిల సాధన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటున్నారని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు,కళాశాలల యాజమాన్యాలు ,అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ పార్కును పూర్వ వైభవంలోకి తీసుకొస్తాం

-మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి

మరిపెడ,జూలై 24,ప్రభాతవార్త:

ప్రజల సేదతీరు, ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్మించిన మరిపెడ మున్సిపల్ పార్క్ నిర్వహణ లోపాలతో పిచ్చిమొక్కలు, పొడవైన గడ్డి, కంపచెట్లతో నిండిపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పరిసరాలు నిరక్ష్యానికి గురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డిని వివరణ కోరగా, సిబ్బంది కొరత కారణంగానే పార్కు నిర్వహణ పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందికి వెంటనే పార్కును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పార్కులో పెరిగిన పిచ్చిగడ్డి, కంపచెట్లను తొలగించి, వాకింగ్ ట్రాక్‌ను శుభ్రపరచడంతో పాటు ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.ప్రజాధనంతో నిర్మించిన మున్సిపల్ పార్క్‌ను పూర్వ వైభవంలోకి తీసుకువచ్చి, ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి హామీ ఇచ్చారు.



విద్యార్థులకు యూనిఫామ్ త్వరితగతిన అందజేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనుల పురోగతి, పనులు సకాలంలో పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యూనిఫామ్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, యూనిఫామ్ పంపిణీకి అవసరమైన చర్యలపై, కాలానుగుణ పరిస్థితులు, వర్షాలు, వ్యవసాయ పరిస్థితులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సేవలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాముల కుట్టు పంపిణీ త్వరితగతిన చేయాలని, పంట మార్పిడి, ఉద్యానవన పంటలు సాగు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇన్చార్జి స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ పురుషోత్తం,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఏఓ విజయచంద్ర, డిహెచ్ఎస్ఓ జి.మరియన్న, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు, ఎస్టీ సంక్షేమ అధికారి దేశీ రామ్ నాయక్, బిసి, సాయి శ్రీజ, మైనార్టీ, నాగలక్ష్మి, డిపిఓ రేవంత్, సంక్షేమ అధికారులు, డిసిఓలు, ఆర్సిఓలు, మెప్మా ప్రాజెక్ట్ డిపిఎం విజయ, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం వదినపై సుపారీ హత్యాయత్నం

మెట్‌పల్లి కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు

నలుగురు నిందితుల అరెస్ట్..

నాటు పిస్టల్, బుల్లెట్లు, బైక్ స్వాధీనం

- డీఎస్పీ రాములు వెల్లడి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం లో ఇటీవల సంచలనం సృష్టించిన కాల్పుల కేసును పోలీసులు శాస్త్రీయ ఆధారాలతో ఛేదించారు. తొలుత గుర్తు తెలియని వ్యక్తుల దాడిగా భావించిన ఈ ఘటన వెనుక కుటుంబ ఆస్తి వివాదమే ప్రధాన కారణమని దర్యాప్తులో తేలింది. ఆస్తి మొత్తం తమకే దక్కాలనే ఉద్దేశంతో సొంత వదినను హత్య చేయించేందుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన డ్రైవర్‌తో సుపారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం మెట్‌పల్లి సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎ. రాములు కేసు వివరాలను వెల్లడించారు.డీఎస్పీ కథనం ప్రకారం, మెట్‌పల్లి పట్టణం పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్ (ఏ 1), అతని భార్య గోనెల అనూష (ఏ2), బంధువు గోపి ముత్తయ్య (ఏ3) కలిసి, శంకర్ సోదరుడు రాజం భార్య గోనెల లక్ష్మిని హత్య చేయాలని కుట్ర పన్నారు. కుటుంబ ఆస్తుల పంపకాల విషయంలో ఇరు కుటుంబాల మధ్య చాలా కాలంగా వివాదాలు కొనసాగుతుండగా, గతంలో పరస్పరం దాడుల కేసులు కూడా నమోదైనట్లు తెలిపారు. నిందితులు నేరుగా హత్య చేస్తే పట్టుబడే అవకాశం ఉండటంతో, తమ వద్ద జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌కు చెందిన సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ (ఏ4) ను డబ్బుతో పాటు సౌదీ అరేబియాకు పంపిస్తామని ఆశ చూపి హత్యకు ఒప్పించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీని కోసం సచిన్ 2026 మార్చిలో ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ప్రాంతంలో ఓ వ్యక్తికి వద్ద రూ.40 వేల చెల్లించి నాటు పిస్టల్, మూడు సజీవ బుల్లెట్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆయుధం కొనుగోలు కోసం శంకర్ తన ఫోన్‌పే ఖాతా ద్వారా రూ.35 వేల బదిలీ చేసినట్లు ఆర్థిక లావాదేవీల ద్వారా నిర్ధారించినట్లు చెప్పారు. నిందితులు ముందుగానే పక్కా ప్రణాళిక రూపొందించి, వేసవి కాలంలో బాధితురాలు ఇంటి వరండాలో నిద్రించే సమయంలో కాల్పులు జరిపి, అనంతరం దోపిడీ దొంగల దాడిగా చిత్రీకరించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. కాల్పుల తర్వాత ఒకరికొకరు ఫోన్ చేయకుండా ప్రత్యక్షంగా మాత్రమే కలుసుకోవాలని కూడా ముందే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. జూన్ 13న తొలి ప్రయత్నం విఫలం కాగా, జూన్ 15 అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో సచిన్ ముఖానికి రుమాలు కట్టుకుని హోండా పాషన్ ప్రో బైక్‌పై బాధితురాలి ఇంటికి వెళ్లి అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ గురి తప్పడంతో బాధితురాలు ప్రాణాపాయం నుంచి బయటపడింది. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారై మరుసటి రోజే ఉత్తరప్రదేశ్‌కు వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆసుపత్రిలో శస్త్రచికిత్స సమయంలో బాధితురాలి ముఖం నుంచి బుల్లెట్ బయటపడటంతో కేసు కీలక మలుపు తిరిగిందని డీఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎ. రాములు పర్యవేక్షణలో సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్ బృందం సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్‌పే లావాదేవీలు, పాత కేసుల వివరాలను విశ్లేషించి అసలు కుట్రను ఛేదించింది. ఈ కేసులో గోనెల శంకర్, గోపి ముత్తయ్యలను జూన్ 16న, గోనెల అనూషను జూన్ 28న అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడు సచిన్ వర్మను ఉత్తరప్రదేశ్‌లో మెట్ పల్లి ప్రత్యేక పోలీసు బృందం అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై మెట్‌పల్లికి తరలించి జూలై 24న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక నాటు పిస్టల్, రెండు సజీవ కార్ట్రిడ్జీలు, టిఎస్21ఎ 8543 నంబర్ గల హోండా పాషన్ ప్రో మోటార్‌సైకిల్, ఐఫోన్11 మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ అంతరాష్ట్ర కోణం ఉన్న కేసును మెట్ పల్లి సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై కిరణ్ కుమార్ అత్యంత శాస్త్రీయ పద్ధతిలో కేసును ఛేదించిన దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించినట్లు డీఎస్పీ రాములు తెలిపారు.

మెట్‌పల్లి వార్త

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

మల్లాపూర్ ప్రభాతవార్త



రాష్ట్రంలోనికేజీబీవీలలో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవడం కోసం జగిత్యాల జిల్లా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు తి. భూమేశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి నిరంజన్,నరేష్ గారి ఆధ్వర్యంలో సాయంత్రం సమయంలో మల్లాపూర్ మండలంలో గల కేజీబీవీ పాఠశాలలో పని చేసే బోధన,బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది నుండి రాసిన ఉత్తరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్షణలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం, సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని , మినిమం టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,29 రోజుల సమ్మె కాలం వేతనం చెల్లించాలని, ఆరోగ్య పథకంలో వీరిని కూడా భాగ్యస్వామ్యం చేయాలని, కేర్ టేకర్ నియమించి రాత్రి విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,కేజీబీవీ లీ.వీ శ్రీలత, టీచర్లు, లీళిది సిబ్బంది లీళీ కోఆర్డినేటర్ ప్రతాప్ చారి, దిదివీ నరేష్, దిళిశి లు మహేష్, దేవరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భగవద్వజానికి పూలమాలలతో వందనం సమర్పించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సంస్కృతిలో వ్యక్తి పూజ కాకుండా భగవద్వజాన్ని గురువుగా భావించి పూజించాలని ఆది కాలం నుండి వేద కాలం నుండి పురాణ కాలం నుండి పూర్వకాలం నుండి మన గురువులు మనకు ఆచరించి రంగరించి మేళవించి మనకు అందించిన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటించి భావితరాలకు అందించవలసిన అవసరం ఉందని వారి పేర్కొన్నారు మర్యాద పురుషోత్తముడైన శ్రీ రామచంద్రునికి విశ్వామిత్రుడు గురువుగా ఉండి అనేక శస్త్ర అస్త్ర విద్యలు నేర్పించాడని జగద్గురువు శ్రీకృష్ణ భగవానునికి సాందీప మహర్షి విద్యా బోధన చేశాడని హిందూ చక్రవర్తి శివాజీ మహారాజ్ సైతం సమర్థ రామదాసు శిష్యరికంలో శిక్షణ పొందాడని భారతీయ సనాతన ధర్మంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని ఆచార్యదేవోభవ అంటూ గురువుకు వందనం సమర్పించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కటకం జనార్దన్ విష్ణువర్ధన్ రాజు అందే సత్యనారాయణ దువ్వ నవీన్ నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీ జంతర్ మంతర్ ఆందోళనలు విద్యార్థులవి కావు

బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనీకెల నవీన్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న ఆందోళనలు నిజమైన విద్యార్థులు నిర్వహిస్తున్నవి కావని, కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహంతో కొందరు ఇతర శక్తులు వాటిలో పాల్గొంటున్నాయని బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దొనీకెల నవీన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థుల ముసుగులో 50 ఏళ్లకు పైబడిన వ్యక్తులు, వామపక్ష విద్యార్థి సంఘాలు, "తుకుడే తుకుడే గ్యాంగ్", ఖలిస్తాన్ మద్దతుదారులు ఈ నిరసనల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. నీట్, ఆర్టికల్ 370, ఖలిస్తాన్ నినాదాలకు పరస్పర సంబంధం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులపై దాడులు చేస్తూ, దేశ భద్రతకు ముప్పు కలిగించే విధంగా వ్యవహరించే వారిని విద్యార్థులుగా ఎలా పరిగణించగలమని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ఆందోళనలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. యువతే దేశ భవిష్యత్తు అని నమ్మే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారతీయ జనతా పార్టీకి విద్యార్థుల పట్ల గౌరవం ఉందని తెలిపారు. అయితే, విద్యార్థుల పేరుతో దేశాన్ని విభజించే ప్రయత్నాలు చేసే దేశవ్యతిరేక శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని దొనీకెల నవీన్ స్పష్టం చేశారు.

ఉద్యానశాఖ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



రైతులు ఉద్యాన శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ విస్తీర్ణ అధికారి అన్వేష్ అన్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఉద్యాన శాఖ పథకాల గూర్చి సర్పంచ్ చిట్యాల రాజారామ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యాన శాఖ విస్తీర్ణఅధికారి అన్వేష్,ఆయిల్ ఫామ్ క్లస్టర్ మేనేజర్ మహర్షి లు కూరగాయల సాగు,ఆయిల్ పామ్ సాగు, ఉద్యాన శాఖ నుండి అమలయ్యే పథకాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కూరగాయల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడంతో పాటు, ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయబడే వివిధ ప్రభుత్వ పథకాలు,సబ్సిడీ వివరాలు,ఆయిల్ పామ్ పంట ప్రయోజనాలు,ఆదాయం తదితర వివరాలను రైతులకు వివరించారు. ఎంఐడిహెచ్ పథకం ద్వారా కొత్తగా పండ్ల తోటలు పెట్టుకునే రైతులకు,కూరగాయ రైతులకు,పూల సాగు చేపట్టే రైతులకు సబ్సిడీ ఇవ్వబడునని,ప్రభుత్వ ఉద్యాన నర్సరీ ములుగు నుండి కూరగాయ నారును ఉచితంగా సరఫరా చేయబడునని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని,రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని,డ్రిప్ ఇరిగేషన్ పై ఎస్ సి,ఎస్ టి రైతులకు 90 సబ్సిడీ,బీసీ, సన్న చిన్నకారు రైతులకు 80 సబ్సిడీ,ఇతర రైతులకు 70 సబ్సిడీ కలదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావంతో ఇల్లంతకుంట మండల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది సాధారణానికి తగ్గట్టుగా వర్షాలు కురవకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయి.ఇప్పటికే నారుమళ్లు వేసిన రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని చోట్ల నారుమళ్లు ఎండిపోతుండగా,మరికొన్ని ప్రాంతాల్లో విత్తనాలు మొలకెత్తక నష్టపోయారు.సాగునీటి వనరులు కూడా ఆశించిన స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.వరి సాగుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.పెసర,కంది,జొన్న,ఆముదం వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని సూచిస్తున్నారు.వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ ఆశించిన మేర వర్షపాతం నమోదుకాకపోవడంతో వ్యవసాయ కార్యకలాపాలు మందగించాయి.పెట్టుబడులు పెట్టిన రైతులకు పంట భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది.ప్రభుత్వం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు,సాగునీటి ఏర్పాట్లు,అవసరమైతే ఆర్థిక సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.మండలంలో ఎల్‌నినో ప్రభావం ఇలానే కొనసాగితే ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు గణనీయమైన నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

సర్ పై అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల కేంద్రములో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర సర్ కన్వీనర్ ఆంటోనిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి లు హాజరైనారు.ఈ సందర్భంగా ఆంటోని రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని,దానిని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు,తప్పుల సవరణ,చిరునామాల మార్పులు కొత్త ఓటర్ల నమోదు అంశాలపై బూత్ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,బుచ్చెల్లి మాహేశ్వరి,కోల కృష్ణ,గాడిచర్ల శ్రీనివాస్,బాధ నరేష్, బెదుర ప్రశాంత్,వరి



వెంకటేష్,సర్దని నందం,కార్తీక్ రెడ్డి,భగత్,యాదగిరి, రాయం రాజు,ధీటీ సత్తయ్య,పద్మ,అజయ్,వినయ్,చంద్ర శేఖర్,పెంటం నరేష్,పద్మ,బుచ్చిరెడ్డి,మహేందర్,తిరుపతి,ప్రశాంత్,శ్రీకాంత్,రఘుపతి,సునీల్,శ్యాం,సత్యం,బూత్ స్థాయి అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ పిలుపుతో క్యాన్సర్ బాధితుడికి రూ.10 వేల సాయం అందించిన వైస్ చైర్మన్ దార్ల సందీప్

సిరిసిల్ల సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన ఇచ్చిన పిలుపు మేరకు ఆర్భాటాలు, హంగులకు దూరంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డుకు చెందిన కుడిక్యాల సతీష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, మానవతా దృక్పథంతో తన వ్యక్తిగతంగా 10 వేల రూపాయలు



ఆర్థిక సహాయాన్ని సతీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దార్ల సందీప్ మాట్లాడుతూ: కేటీఆర్ చూపించిన సేవా మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన జన్మదిన కానుకని సతీష్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మనవంతుగా కొంత సాయం అందించామని తోటి స్థానిక నాయకులు, దాతలు కూడా తమకు తోచిన ఆర్థిక సాయం అందించి సతీష్ కుటుంబానికి కొండంత అండగా నిలవాలని, మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు.

సిరిసిల్లలో ద ఫస్ట్ హ్యుమానైడ్ టీచర్ ఇన్ తెలంగాణ (రోబో)

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం ను పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గీతా నగర్ జడ్పీహెచ్ఎస్ సిరిసిల్ల లో "ద ఫస్ట్ హ్యుమానైడ్ టీచర్" ఇన్ తెలంగాణ (రోబో) ను నాస్కామ్ చైర్మన్ కొండూరి రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కల, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి శుక్రవారం ఆవిష్కరించారు. ఇండస్ హ్యూమనాయిడ్ ల్యాబ్ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్ , బొల్లి రామ్మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు

17వ పోలీస్ బెటాలియన్‌లో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని 17వ పోలీస్ బెటాలియన్ లో వార్షిక క్రీడలను బెటాలియన్ కమాండంట్ పి.జె.పి.సి. చటర్జీ శాంతి కపోతాలని ఎగరవేసి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ అడిషనల్ డి.జి.పి సంజయ్ కుమార్ జైన్ క్రీడలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ ఓత్ (ప్రతిజ్ఞ) చేసారు. విధి నిర్వహణ లో పోలీస్ సిబ్బంది తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ సిబ్బంది యొక్క మానసిక ఉల్లాసం సిబ్బందిలో శారీరక దృఢత్వం, జట్టు స్ఫూర్తి ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సురేష్, అసిస్టెంట్ కమాండెంట్లు సురేష్ ,రాజు , ఆర్.ఐ. లు రాంబ్రహం, కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాంప్రసాద్, వసంతరావు అధికారులు ఆర్.ఎస్.ఐ. లు సిబ్బంది పాల్గొన్నారు.

మానస చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానస చిల్డ్రన్స్ హాస్పిటల్లో రోగుల నుండి అధిక వైద్య ఛార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ శుక్రవారం ఆసుపత్రిని తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలవుతున్న చికిత్స విధానాలు, రోగులకు జారీ చేసిన బిల్లులు, వసూలు చేసిన వైద్య ఛార్జీలు, సంబంధిత రికార్డులు ఇతర పత్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి యాజమాన్యం నుండి వివరణలు తీసుకొని, అవసరమైన వివరాలను సేకరించారు.పరిశీలన అనంతరం సంబంధిత అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ తనిఖీలో డా. నాగేందర్ బాబు, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సౌమ్య, డా. పూర్ణచందర్, డా. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల కేంద్రములో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపేల్లి సురేందర్ రావు ఆధ్వర్యములో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం పార్టీ శ్రేణుల ఆధ్వర్యములో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ మండల కేంద్రములో ఉన్నటువంటి చిరు వ్యాపారులకు వర్షానికి,ఎండల నుండి ఇబ్బందులు ఎదుర్కోకుండా 100 రక్షణ గొడుగులను అందించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే,కాంగ్రెస్ ప్రభుత్వములో రైతులకు కరువే మిగిలిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు మేలు జరగడం లేదని అన్నారు.ఈ కార్యక్రమములో సెస్ డైరెక్టర్ సందూపట్ల అంజిరెడ్డి,కొమ్ము బాలయ్య,ఎద్దాండి నరసింహ రెడ్డి,ఎండీ సర్వ ర్ పాషా,సర్పంచ్ రేను రమ్ము,మాజీ సర్పంచ్ గాండ్ల సుమతీ,నల్ల నర్సయ్య,దమ్మ రవీందర్ రెడ్డి,కొండ శ్రీను కొమ్మేట రాజు,ఎండీ అన్వర్,శరయ్య,గూడూరు భారత్,పల్లె ఆనంద్,శాడ శ్రీను,కట్ట బాపురావు,ఎండీ జహంగీర్,బిల్లం మురళీ కంచం నర్సింలు,జాల భిక్షపతి,దోరగల్ల బాలయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కేటీఆర్ బర్త్డే వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బర్త్డే వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మొదటగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ నేతలు మొక్కలు నాటారు. అనంతరం మండేపల్లి ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. మండేపల్లి మాజీ ఎంపిటిసి బస్సు స్వప్న లింగం వృద్ధులకు వైద్య పరికరాలు వెయిట్ మిషన్, షుగర్,బిపి పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని,కేటీఆర్ ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్, ప్యాక్స్ చేర్మెన్ బండి దేవదాస్,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గజబింకార్ రాజన్న,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీలు పడిగల మానస,పూస పెళ్లి సరస్వతి,లక్ష్మీపూర్ సర్పంచ్ సాయి కృష్ణ,మాజీ సర్పంచ్లు అంకారపు రవీందర్, వల కొండ వేణుగోపాలరావు,శివజ్యోతి,గుగ్గిళ్ళ అంజయ్య,సురభి నవీన్ రావు,మాజీ ఎంపీటీసీలు బుస స్వప్న లింగం,ఉప సర్పంచ్ ల ఫోరం మండల అసోసి శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు సద్దరోజు, ఎగుమామిడి సరిత విజయేందర్ రెడ్డి,గంగ హన్మంత రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు జవహర్ రెడ్డి,కందుకూరి రామా గౌడ్,గణప మదన్ రెడ్డి,కర్నె బాలయ్య, నల్లగొండ ప్రవీణ్,జంగ పెళ్లి శేఖర్,ఆవు నూరి వెంకట రాములు,వేముల శ్రీనివాస్,అడగట్ల భాస్కర్,జగత్ భిక్షపతి మహేందర్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా గాంధీ చౌక్ లో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి కేకే కట్ చేసి వేడుకలు నిర్వహించారు . అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో నా స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, వార్డు కౌన్సిలర్ నీరజ , గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కూర శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి

రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక

సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో డి.ఏ.వి పాఠశాల ప్రారంభం

మణుగూరు ఏరియా పీకే ఓసీ గని సందర్శన

మణుగూరు, ప్రభాతవార్త, జులై 24

రాష్ట్ర విద్యుత్ రంగానికి, పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకలాంటి సింగరేణి సంస్థ ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ఆయన భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీటీపీఎస్)తో పాటు మణుగూరు ఏరియా పీకే ఓసీ (ప్రకాశ్ ఖని) బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి, గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.

విద్యుత్ ఉత్పత్తి, భద్రతా ప్రమాణాల పరిశీలన



ముందుగా బీటీపీఎస్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, సెంట్రల్ కంట్రోల్ యూనిట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. అనంతరం పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిఏవి పాఠశాలను ప్రారంభించారు. ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కల్పించిన మౌలిక వసతులను ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం మణుగూరు ఏరియా పీకే ఓసీ గనిని సందర్శించిన భట్టి విక్రమార్క స్వయంగా గనిలోకి దిగి బొగ్గును చేతిలోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు. ఈ గని చరిత్ర, ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపు వేలంలో సింగరేణి చురుగ్గా పాల్గొని కొత్త బ్లాకులను సొంతం చేసుకోవాలని, దేశంలోనే అగ్రగామి సంస్థగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా చొరవ చూపాలని కోరగా... సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ అంకిత్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఫా) గౌతమ్ పొట్రూ, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకులాల్లో సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీ

ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలి

ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, జూలై 24, ప్రభాతవార్త



2026-27 విద్యా సంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (బాలురు, బాలికలు) 5వ నుంచి 9వ తరగతి వరకు మిగిలిన ఖాళీల భర్తీ కోసం ఈ నెల 27న భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు)లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు ఎంట్రన్స్ హాల్ టికెట్, స్టడీ సర్టిఫికేట్, కులం, ఆదాయం, ఆధార్, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఇతర సంస్థల్లో ఎంపికైనట్లయితే సంబంధిత పత్రాలు, వాటి ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు.

ముఖ్యమైన నిబంధనలు

విద్యార్థులకు వారి సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.6వ నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలు పూర్తిగా ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేస్తారు.5వ తరగతి ఖాళీలను ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ అభ్యర్థులకు నిష్పత్తి ప్రకారం భర్తీ చేస్తారు. ఇతర వర్గాల అభ్యర్థులు అందుబాటులో లేకపోతే మిగిలిన సీట్లను ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేస్తారు. అనాథ, సెమీ అనాథ, అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నందున సంబంధిత ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని కోరారు.మరిన్ని వివరాలకు 8500136628, 7893456472 నంబర్లను సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు

పంటల వైవిధ్యీకరణతో రైతులకు భరోసా కల్పించాలి

ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 24 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివిధ శాఖల ప్రధాన



కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గత కొన్ని రోజులుగా భారత వాతావరణ శాఖ అంచనాలు నిజమవుతున్నాయని, ప్రస్తుత పరిస్థితులు త్వరలో మెరుగుపడే అవకాశాలు తక్కువగా ఉన్నందున అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతుల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఐడీఓసీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొచ్చర్లను సన్మానించిన డిప్యూటీ సీఎం

కొత్తగూడెం టౌన్, జూలై 24 ప్రభాతవార్త:



బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక ధృవపత్రం పొందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు విద్వాన్ కొచ్చర్ల సురేష్ కుమార్ ని అభినందిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి అధికారిక గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి అధికారిక గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఆ సమావేశంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సింగరేణి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో విద్వాన్ కొచ్చర్ల సురేష్ కుమార్ గారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆధ్యాత్మిక రంగంలో ఆయన అందిస్తున్న విశేష సేవలను ప్రశంసిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గౌరవం తీసుకువచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

బౌద్ధక్షేత్రం పనులు ఆర్ అండ్ బీ కి అప్పగింత

మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు తొలి అడుగులు

బౌద్ధక్షేత్రంను సందర్శించిన జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి

నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో చేపట్టనున్న బౌద్ధక్షేత్రం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు తొలి అడుగులు పడ్డాయి. బౌద్ధక్షేత్రం లో చేపట్టనున్న మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులను రోడ్డు భవనాల శాఖ కు అప్పగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం ను జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి ఆర్అండ్ బి అధికారులతో కలిసి సందర్శించారు. బౌద్ధక్షేత్రంలో బుద్ధిస్టు కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించారు. మాస్టర్ ప్లాన్ లో చేయాల్సిన అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ ఏమీ చేయాలి, వాటికి బడ్జెట్ ఇతరత్రా అంశాల పై టూరిజం మరియు ఆర్అండ్ బి అధికారులు కసరత్తు చేపట్టారు. స్థానిక బౌద్ధక్షేత్రం లో మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన మ్యాప్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బడ్జెట్ పూర్తి వివరాలతో ప్రతిపాదనలను సిద్ధం చేసి మంత్రి శ్రీనివాసరెడ్డి అమోదం పొందిన తరువాత నెల రోజులలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి డీఈఈ భగవాన్, జెఈ పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

మాచనపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50 వ జన్మదినం సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో కేటీఆర్ ఇంకా ఎన్నో జన్మదినం వేడుకలు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం పొందుతూ అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కేటీఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటామని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతా కలిసి నడుస్తామంటూ కెసిఆర్, కేటీఆర్ కౌశిక్ అన్న ఆలోచనల విధానాల కోసం కట్టుబడి ఉంటూ పని చేస్తామని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎన్ని కష్టనష్టాలైనా భరిస్తూ పార్టీ కోసం పని చేస్తామని తెలిపారు. కేటీఆర్ ఆలోచన విధానలు రైతుల విద్యార్థుల ప్రజలలోకి తీసుకెళ్ళుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోలెవేన ఎర్రయ్య బొజ్జం తిరుపతిరెడ్డి వేల్పుల శ్రీకాంత్ ఈర్ల రవి మర్రిపల్లి రాజయ్య ఏజ్జ తిరుపతి ఈరవెన రమేష్ కానవేన నాగరాజు బొజ్జం రవీందర్ రెడ్డి కశ వోజ్జ గోపాల్ పోల్సాని లింగారావు ఉమ్మడి రవి కొడారి సతీష్ గాజుల సంపత్ గుర్రం రామ్ రెడ్డి పింగిలి సత్తిరెడ్డి సముద్రాల సంపత్ పోల్సాని తిరుపతిరావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ను త్వరగా పూర్తి చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



సమగ్ర ఓటు సవరణ నమోదును కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఓలు, కో ఆర్డినేటర్లు త్వరగా పూర్తి చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, సుడా మాజీ చైర్మన్, హుజురాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ పై బిఎల్ఓ కో ఆర్డినేటర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్ఐఆర్ వారాల సమర్పణ తేది దగ్గర పడుతున్నా కొద్ది కాంగ్రెస్ పార్టీ నమోదు ప్రక్రియలో బిఎల్ఓ ల పనిలో వేగం పెంచాలన్నారు. ఇప్పటి వరకు బిఎల్ఓ వద్ద ఉన్న పూర్తి సమాచారం కో ఆర్డినేటర్ల వద్ద ఉందా లేదా అని ప్రశ్నించారు...? గ్రామాల్లో ఓటు నమోదు ఫారం రాకపోతే బిఎల్ఓ కో ఆర్డినేటర్లకు తెలపాలని, అక్కడ నుండి మాకు చేరవేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్ పై సీరియస్ గా దృష్టి పెట్టింది, కావున ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ కి సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకున్నారని వారన్నారు. తెలిసి ఒక్క ఓటు కూడా వృధా కాకుండా చూడాలని కార్యకర్తలకి సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, వీణవంక మండల నాయకులు, గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ వేదికపై తెలంగాణ గురుకుల విద్యార్థి

ఇటలీలో జరిగే పడవ పోటీలకు కమలాపూర్ విద్యార్థి కౌనిక్ వర్ధన్ ఎంపిక

కమలాపూర్: ప్రభాత వార్త.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు సిద్ధమయ్యాడు.కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన దేవరాజు కౌనిక్ వర్ధన్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. అతను 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక ప్రపంచ క్యాడెట్ పడవ పోటీలకు భారతదేశం తరపున ఎంపికయ్యాడు. హైదరాబాద్ పడవ క్రీడా సంఘం ఎంజెపి బీసీ గురుకుల సొసైటీ తరపున కౌనిక్ వర్ధన్ ఈ పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ ప్రపంచ స్థాయి పడవ పోటీలు ఇటలీ దేశంలోని టోర్బోల్ సుల్ గార్డా అనే ప్రాంతంలో జూలై 30 నుండి ఆగస్టు 7 వరకు జరుగనున్నాయి.ఈ విషయాన్ని పాఠశాల ప్రధానాచార్యులు డాక్టర్ తాడూరి రవీందర్ తెలియజేశారు.కౌనిక్ వర్ధన్ ప్రయాణం గురించి ఆయన వివరిస్తూ "202324 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదువుతున్నప్పుడు వేసవి శిక్షణా తరగతుల ద్వారా పడవ నడపడంలో శిక్షణ పొందాడు. ఆ తర్వాత 2024లో సికింద్రాబాద్ లో జరిగిన 16వ పడవ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. 2025లో మేఘాలయలోని షిల్లాంగ్ లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ పడవ పోటీల్లో కూడా తన ప్రతిభను



చాటాడు. 2026లో ఈశాన్య ప్రాంత పడవ పోటీలతో పాటు, మే నెలలో ముంబైలో జరిగిన పోటీల్లో అద్భుతంగా రాణించాడు" అని చెప్పారు.ముంబై పోటీల్లో చూపిన అసాధారణ ప్రతిభతో గోవాలోని నౌకాదళ క్రీడా పాఠశాల, బెంగళూరులోని సైనిక క్రీడా శిక్షణ కేంద్రాలలో ప్రవేశానికి కూడా ఎంపికయ్యాడు."కౌనిక్ వర్ధన్ యొక్క కష్టం, పట్టుదల, పడవ నడపడంలోని నైపుణ్యమే అతన్ని ఈ స్థాయికి తీసుకువచ్చాయి. ప్రపంచ వేదికపై మన దేశ పతాకాన్ని ఎగురవేయబోతున్నాడు" అని ప్రిన్సిపల్ ప్రశంసించారు.కౌనిక్ వర్ధన్ విజయానికి గురుకుల సొసైటీ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడా ప్రేమికులు అందరూ అభినందనలు తెలుపుతూ, ఇటలీ పోటీల్లో బంగారు పతకం సాధించి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

కమలాపూర్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

కమలాపూర్: ప్రభాత వార్త.



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కమలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.ముందుగా కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. "కేటీఆర్ దీర్ఘాయుష్మాన్ భవ" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి అందరికీ తెలుసు. ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన పాత్ర మరువలేనిది. యువనేతగా రాష్ట్ర యువతకు ఆయన ఆదర్శం. తెలంగాణ బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టిన నాయకుడు కేటీఆర్" అని కొనియాడారు.అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మారాపెల్లి నవీన్, సంపత్ రావు, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్, కమలాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొడగాని రాజేష్, పుల్లూరి శ్రీనివాస్, కుమ్మరి కుమార్, చిలువేర్ మోహన్, నాకిర్త రాజు, పుల్ల శ్రీను, మల్లారెడ్డి, శ్రవణ్ సంపత్, కృష్ణమూర్తి, గోపాల్.. తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర ఓటు సవరణపై కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

బిఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలని నాయకుల ఆదేశం

కమలాపూర్: ప్రభాతవార్త. రాష్ట్రంలో సమగ్ర ఓటు సవరణ కార్యక్రమ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమగ్ర ఓటు సవరణ ప్రక్రియ సర్ పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుడా మాజీ ఛైర్మన్, హుజురాబాద్ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కమలాపూర్ మండల పరిధిలోని గ్రామాల నుండి వచ్చిన బిఎల్ఏ లు కో ఆర్డినేటర్ల తో వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "సమగ్ర ఓటు సవరణలో పార్టీ బలం అంతా బిఎల్ఏ ల పైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పటివరకు మీ వద్ద ఉన్న సమాచారం మొత్తం కో ఆర్డినేటర్లకు అందించారా? గ్రామాల్లో ఓటు నమోదు ఫారాలు సరిగా అందుతున్నాయా? ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే కో ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలి. మేము అధికారులతో మాట్లాడి వెంటనే



పరిష్కరిస్తాం" అని స్పష్టం చేశారు."కాంగ్రెస్ పార్టీ సర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా ప్రతి ఓటరు వద్దకు వెళ్లి వివరాలు సేకరించాలి" అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోకుండా, కొత్త ఓటర్ల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, ఇంటింటి సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో హుజురాబాద్,కమలాపూర్ మండలాల నాయకులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త;

వీణవంక మండలము కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు 50 వ జన్మదిన వేడుకలు మండల బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నేతలు ముసిపట్ల తిరుపతి రెడ్డి ,మాడ సాధవ రెడ్డి లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కాలములో రైతులకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా సాగు, తాగునీరు, ఎరువులు సకాలములో అందించి, రైతు సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. ఐటి మంత్రి గా ఉన్న కాలములో సాఫ్ట్ వేర్ ను ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేశార నీ కొనియాడారు..కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాన్ని నిరసిస్తూ ధర్నా. బిఆర్ఎస్ నేతలు రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కేంద్రం ప్రభుత్వం విద్యా విధానాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ నేతలు ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ అప్కో డైరెక్టర్ సత్యనారాయణ, సర్పంచులు మ్యాదగోని తిరుపతి, గజ్జల మొగిలయ్య, మండల రాజకుమార్ నేతలు కామిడి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బల సమ్మి రెడ్డి, గెల్లు మల్లయ్య,మహిపాల్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



ఘనంగా వొడితల రాజేశ్వరరావు 15వ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాజ్యసభ సభ్యుడిగా, రాజకీయాల్లో ప్రభుత్వం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఆనాటి భారత ప్రధానమంత్రి పివి నరసింహారావు కు చేదోడువాదోడుగా ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో కీలక కృషి చేసిన మహానుభావుడు వొడితల రాజేశ్వర్ రావు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఆయన 15వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ప్రణవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హుజురాబాద్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా ఉండకూడదని విద్యాసంస్థలను నెలకొల్పి వారికి ఉచిత విద్యను అందించారని, ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి పనులు రాజ్యసభ సభ్యుడిగా చేశారని, ఇప్పటికి వారి అభివృద్ధి ఆనవాళ్లు ఉన్నాయని అన్నారు. వారు చూపిన బాటలో ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు,





దేవాలయాల చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు, డైరెక్టర్లు, అన్ని మండలాల, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్, బిసి, ఎస్సీ, యువజన, సేవాదళ్, అనుబంధ సంఘాలు, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కిట్స్ లో... కమలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు, కళాశాల వ్యవస్థాపక చైర్మన్ వొడితల రాజేశ్వరరావు 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలనే ఆశయంతోనే రాజేశ్వరరావు విద్యాసంస్థలను స్థాపించారని కొనియాడారు. అలాగే కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ... మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన గట్టిగా విశ్వసించేవారని, విద్యకు దూరంగా ఉన్న నిరుపేద గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయన మహోన్నత ఆశయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, మెకానికల్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ ఎం.వి. సతీష్ కుమార్, సీఎస్ఈ హెచ్ఓడీ డాక్టర్ కె. రవీంద్రబాబు, ఏఐఎంఎల్ హెచ్ఓడీ డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, ఈఈఈ హెచ్ఓడీ డాక్టర్ యోగేష్ పుండలిక్, ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ బి. రమేష్, సివిల్ హెచ్ఓడీ డాక్టర్ అనిల్, అకాడమిక్ డీన్ డాక్టర్ జి. మల్లయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. శశికళ, హెచ్‌అండ్‌ఎస్ హెచ్ఓడీ డాక్టర్ కే. మధులత, లైబ్రేరియన్ ఈ. రామకృష్ణా రావుతో పాటు పలువురు అధ్యాపకులు డాక్టర్ రఘు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ భాస్కర్ ప్రకాష్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ కొమురయ్య, సిబ్బంది పి. విజయేందర్, ఎ. అశోక్, శ్రీకాంత్, రమణ రావు, రవీందర్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని, హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారి సూచనల మేరకు, జమ్మికుంట పట్టణ పరిధిలోని స్థానిక గాంధీ చౌరస్తాలో, హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరుగుతున్న అణచివేతకు నిరసనగా కేటీఆర్ తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తూ వారికి సంఘీభావం ప్రకటించడం ఆయన ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం



కల్పించిన నిరసన తెలిపే హక్కును అణచివేయడం తగదని, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు అందాల్సిన సాగునీటిని వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత వానాకాల సాగు దృష్ట్యా రైతులకు యూరియా ఎరువులను ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సాగునీరు, యూరియా సకాలంలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తార తిరుమల్ రెడ్డి, లావణ్య, బండ నరేష్, సర్పంచులు కట్కూరి మల్లారెడ్డి, జూపాక వెంకటేష్, ఉప సర్పంచ్ సతీష్, మాజీ కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, డిష్ కుమార్, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, కొండ్ర నరేష్, కోయడ కమలాకర్, నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి, ఐలయ్య, మైకేల్, కానీగంటి శ్రీనివాస్, రమేష్, రేణుక, ప్రభావతి రెడ్డి, పంజాల శ్రీధర్, కొలిపాక సమ్మయ్య, శివ కిరణ్, పిల్లి సమ్మయ్య, జమ్మికుంట వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ బొద్దుల రవిందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దయ్యాల శ్రీనివాస్, పాతకాలపు ఓదెలు, పొనగంటి శ్రీధర్, ముద్రగడ ప్రవీణ్ కుమార్ లతో పాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నాయకులకు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పద్మశాలి సంఘ నాయకులను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన బండారి సదానందం, పద్మశాలి చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఉపేందర్, ఉపాధ్యక్షులు తిరుపతి, కోశాధికారి మహాదేవ్, డైరెక్టర్లను ఆయన సన్మానించారు. అనంతరం చేనేత కార్మికుల పనిని చేనేత సంఘంలో ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి కార్మికులతో ఆయన మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్ కోయల్కార్ భారతి, సొల్ల సునీత, సందమల్ల పుణ్య, నాయకులు కాజీపేట శ్రీనివాస్, కోయల్కార్ బాలాజీ, సందమల్ల బాబు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండా గణేష్, సాగర్, శ్రీనివాస్, కమలాకర్, దేవయ్య, మార్త రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

27న జర్నలిస్టుల ఛలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఈనెల 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద టీడబ్ల్యూజేఎఫ్ నిర్వహించే ఛలో పార్లమెంట్ పోస్టర్ ను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ... పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు అన్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించడం, జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్రం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. మీడియా రంగం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అనేక రాష్ట్రాల్లో జర్నలిస్టుల పై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించడంతో పాటు పాత్రికేయ సంఘాలు, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, సందేల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షులు సొడమల్ల యోహాన్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సాగర్, శంకర్, శ్రీనివాస్, రవీందర్, కొండ గణేష్, క్రాంతి కుమార్, ప్రవీణ్, సత్యనారాయణ, పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

ఆదర్శంగా గంజిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా కార్మికులకు గంజిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా చీరలను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 54 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ తన తల్లి మధురమ్మ జ్ఞాపకార్థం ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. రిటైర్ మెంట్ తర్వాత తన పింఛన్ డబ్బులను సైతం సమాజ సేవకే అంకితం చేస్తూ, నిరుపేదలకు, కార్మికులకు సేవ చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కేవలం పారిశుద్ధ్య కార్మికులే కాకుండా మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్లు, అలాగే విద్యార్థులకు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ జగదీశ్వర్ సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సునీత, సింధుజ, సమ్మయ్య, సుమలత, శిలేఖ, భారతి, జమదగ్ని, అబ్దుల్ హలీం, రొంటాల బుచ్చయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్య సేవలు ప్రజల గడప దాటాలి

జీజీహెచ్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



..... ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి అవగాహన కల్పించడమే కాకుండా, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయనే నమ్మకాన్ని పెంపొందించే దిశగా వైద్యాధికారులు పనిచేయాలని సూచించారు. శుక్రవారం రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆసుపత్రిలోని ప్రత్యేక వైద్య విభాగాలు, రోగులకు అందుతున్న సేవలు, వైద్యుల అందుబాటు, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో న్యూరో సర్జరీ, యూరాలజీ, పిల్లల శస్త్రచికిత్సలు, గుండె పరీక్షలు, ఫిజియోథెరపీ, వ్యసన విముక్తి చికిత్స వంటి అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే వాటిపై ప్రజలకు తగిన సమాచారం లేకపోవడం వల్ల చాలామంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గ్రామాలు, వార్డులు, పట్టణాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి అందుబాటులో ఉన్న వైద్య సేవలపై స్పష్టమైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ విభాగంలో ఏ సేవలు అందుబాటులో ఉన్నాయి, ఏ వైద్యుడు ఏ రోజు విధులు నిర్వహిస్తారు, ఏ చికిత్సలు ఉచితంగా లభిస్తాయి అనే వివరాలను పెద్ద ఎత్తున ప్రదర్శించాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెరిగితేనే ఆసుపత్రుల లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.తనిఖీలో భాగంగా న్యూరో సర్జరీ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ వెన్నెముక, మెడ, తలకు గాయాలైన రోగులకు అందిస్తున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. న్యూరో సర్జన్ ప్రతి బుధవారం, శుక్రవారం సేవలు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం ఫిజియోథెరపీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, ప్రమాదాలు, పక్షవాతం, కీళ్ల సమస్యల అనంతరం అందుతున్న పునరావాస సేవలపై ఆరా తీశారు.2డీ ఎకో విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, గుండె సంబంధిత పరీక్షలు సోమవారం నుంచి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఈ సేవలను మరింత మంది వినియోగించుకునేలా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కేంద్రాన్ని సందర్శించి మద్యం, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యసనంతో బాధపడుతున్న వారికి కౌన్సెలింగ్‌తో పాటు పునరావాస సేవలను మరింత సమర్థంగా అందించాలని ఆదేశించారు.పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లలకు నిర్వహిస్తున్న శస్త్రచికిత్సల వివరాలు, యూరాలజీ విభాగంలో మూత్రనాళ సంబంధిత వ్యాధులకు అందిస్తున్న చికిత్సలను కలెక్టర్ పరిశీలించారు. యూరాలజీ నిపుణులు ప్రతి మంగళవారం, గురువారం సేవలు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. అలాగే న్యూరో ఫిజీషియన్ సేవలను నమీక్షిస్తూ నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే కేంద్రాలుగా నిలవాలని, అవసరం లేని వైద్య ఖర్చులు తగ్గించడంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డా. హిమబిందు సింగ్, సీఎస్ఆర్ ఎంఓ డా. కృపాబాయి, డా. అప్పారావు, వివిధ విభాగాల వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యం

గోదావరిఖని, ప్రభాత వార్త:



.... కక్షిదారులకు సత్వర, నిష్పాక్షిక న్యాయం అందించడంలో న్యాయస్థానాలు, న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని వనపర్తికి బదిలీ అయిన ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి కోట్ల లావణ్య బాల్‌రెడ్డి అన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆమె సూచించారు.ఖని లేబర్ కోర్టు ఆవరణలో గురువారం రాత్రి ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోర్టుల్లో ఒక పక్షం గెలవడం, మరో పక్షం ఓడిపోవడం న్యాయ ప్రక్రియలో సహజమేనని పేర్కొంటూ, తీర్పు వెనుక ఉన్న న్యాయ సూత్రాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా న్యాయవాదులు, న్యాయాధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అనంతరం ఖని బార్ అసోసియేషన్ సభ్యులు కోట్ల లావణ్య బాల్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఆమె ఖని కోర్టులో అందించిన సేవలను కొనియాడుతూ, నూతన బాధ్యతల్లోనూ విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, మున్సిఫ్ మేజిస్ట్రేట్లు నల్లాల వెంకట సచిన్‌రెడ్డి, శ్రీనిజ కోహిర్కర్, స్వారిక, బార్ కౌన్సిల్ సభ్యురాలు చందాల శైలజ, ఏజీపీ ముష్కే రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కుడిది వెంకటేష్, జాయింట్ సెక్రటరీ కుమార్ ముచ్చకుర్తి, న్యాయవాదులు అసంపల్లి రవీందర్, గజ్జెల ప్రసన్న, ముక్కెర అంజలి, షానవాజ్ ఖాన్, చిదురాల రమేష్, దాట్ల కిరణ్, మార్కాపురి తిలక్, నడిపల్లి కిషన్‌రావు, సంజయ్‌కుమార్, కొసన శ్రీనివాసరావుతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని టి పి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి స్థానిక బస్టాండ్ వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్, పౌరహక్కుల సంఘం, రైతుకూలి సంఘం, ఏ ఐ ఎఫ్ బి విద్యార్థి విభాగం సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర అనిశ్చితిలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ ఎలాంటి రాజకీయ, అధికారిక జోక్యం లేకుండా సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం శిక్షించాలని కోరారు. వరుసగా వివాదాలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ)ని రద్దు చేసి పారదర్శక పరీక్షా విధానాన్ని ఏర్పాటు చేయాలని టిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం అన్నారు. లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ డిమాండ్ చేశారు. జూలై 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకురి లక్ష్మణ్ అన్నారు. లాఠీచార్జ్‌లో గాయపడి మరణించిన విద్యార్థిని కుటుంబానికి రూ. 1 కోటి చెల్లించి న్యాయ విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి అంజన్న, నారా వినోద్, వెల్తురు సదానందం, ఈర్ల రామ్ చందర్, మోదుంపల్లి శ్రవణ్, రామిల్ల బాపు, కుమ్మరి మోహన్ బాబు, చాట్ల చందు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి ప్రాణాలకు శ్రీరామరక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి ప్రాణాలకు శ్రీరామరక్షణ అని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.గాంధీ చౌరస్తాలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఇంద్రసే నారెడ్డి మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు జరిమానాలు విధించడమే లక్ష్యంగా పనిచేయడం లేదని, ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో లేదా ఇతర మార్గాల్లో/గల్లీల్లో తిరిగితే హెల్మెట్ అవసరం లేదు",/చిన్న దూరానికి వెళ్తే హెల్మెట్ పెట్టుకోనవసరం లేదు" వంటి తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జరిమానాల భయంతో అయినా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకుంటే చివరకు అదే వారి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. పాల ప్యాకెట్ తీసుకురావడానికి, సమీప దుకాణానికి వెళ్లడానికి లేదా చిన్న పని కోసం మాత్రమే వెళ్తున్నామని భావించి హెల్మెట్ ధరించకుండా ప్రయాణించ వద్దని సూచించారు. ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు కూడా రక్షణగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని, ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకుల పనితీరుపై పరిశోధనకు డాక్టరేట

గోదావరిఖని, ప్రభాతవార్త:



..... తెలంగాణలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరుపై నిర్వహించిన పరిశోధనకు గుర్తింపుగా స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యాపకుడు బోనాల అనిల్కు శాతవాహన విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసింది."తెలంగాణలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు – తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై ఆయన పరిశోధన చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ, రైతులు, స్వయం ఉపాధి వర్గాలకు అందిస్తున్న రుణ సదుపాయాలు, ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్ర, వాటి పనితీరును శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఈ పరిశోధనను పూర్తి చేశారు.ఈ పరిశోధనను శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. హరికాంత్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధనలో తెలంగాణలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరుపై సమగ్ర విశ్లేషణతో పాటు వాటి అభివృద్ధికి అవసరమైన పలు సూచనలను కూడా ప్రతిపాదించారు.బోనాల అనిల్‌కు పీహెచ్‌డీ పట్టా లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇనుగాల మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. అధ్యాపకులు డాక్టర్ సుధా రవీందర్, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, డాక్టర్ శ్యాంప్రసాద్, జ్యోతితో పాటు విద్యార్థులు ఆయనను అభినందించారు.అధ్యాపక వృత్తితో పాటు పరిశోధనా రంగంలోనూ బోనాల అనిల్ సాధించిన ఈ విజయం కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని పరిశోధనల ద్వారా విద్యా, బ్యాంకింగ్ రంగాలకు విలువైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ

కేంద్రమంత్రి రాజీనామా చేయాలి

బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి అజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త:



నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి రాజీనామా చేయాలని చొప్పదండి నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు బందారపు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో ఇందిరా పార్క్ దగ్గర నీట్ పరీక్ష లీక్ పైన విద్యార్థులకు మద్దతుగా బి ఆర్ ఎస్ ధర్నా ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువజన విభాగం నియోజకవర్గం ఇంచార్జి బంధారపు అజయ్ కుమార్ కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని నీట్ విద్యార్థులు అడిగితే పోలీస్ లతో దాడి చేయడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రధాన మంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చెయ్యాలని అన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుంది విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) లో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరి శుక్రవారం పరిచయం కార్యక్రమం జరిగింది. అనంతరం సహకార సంఘం అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మొదటి సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు జవాబుదారీగా ఉంటామని, రైతులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పరంగా అందే పథకాలు, రుణాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమం లో వైస్ చైర్మన్ నిజానవపురం చందు, డైరెక్టర్లు మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు, తాళ్ళపెల్లి పద్మ, లింగంపల్లి దేవదాస్, గంకిడి కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, పూదరి సత్యం, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మి మ్మ, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రామడుగు లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

రామడుగు, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు 50వ పుట్టిన రోజు వేడుకలు రామడుగు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైశ్య భవన్ లో తల సేమియా వ్యాధి గ్రస్తుల చిన్నారులకు సహాయార్థం మెగా రక్తదాన శిబిర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు దాదాపు ,35 మంది రక్తదానం చేశారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ,సర్పంచులు ఒంటెల వెంకట రమణ రెడ్డి, గంట్ల రవీందర్ రెడ్డి, గాదే మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, గుడ్ల శేఖర్, నాయకులు వీర్ల సంజీవ రావు,నాగి శేఖర్, దాసరి రాజేందర్ రెడ్డి,పూడూరి మల్లేశం, వీర్ల కుందన్ రావు,అరపెల్లి ప్రశాంత్, శనిగరపు అనిల్, అర్జున్,మాజీ సర్పంచ్ల పంజాల జగన్ గౌడ్,జవ్వాది శేఖర్, గుండి ప్రవీణ్, ఉకంటి చంద్ర రెడ్డి, సైండ్ల కరుణాకర్, మాజీ ఎంపీటీసీ ఏడవెల్లి పాపి రెడ్డి, ఫిరోజ్, చెన్నూరు శ్రీకాంత్ రెడ్డి, అజీజ్,సంతోష్ రెడ్డి,భూత్కూరి సురేష్,చిరుత జగన్, నేరెళ్ళ సంపత్, రాజిరెడ్డి, సాయి, కళ్లేపెల్లి కుమార్,సోహెల్, ఖాసిం,అనిల్ రావు,అసంపెల్లి ప్రశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల మృతి పట్ల బాధితుడికి ధైర్యం కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



కుక్కల దాడి లో గొర్రెల మృతి పట్ల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించారు. ఈ మేరకు చొప్పదండి నియోజకవర్గం పరిధిలో ని కోడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామం కు చెందిన మిరపల పర్వతాలు కు చెందిన గొర్రెల మందపై పిచ్చి కుక్కలు దాడి చేసి న సంఘటనలో చాలా గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే బాధితుడికి ఫోన్ చేసి అధైర్య పడవద్దని, న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడమే కాకుండా, జగిత్యాల జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితుడికి నష్ట పరిహారం అందేలా చూస్తామని పేర్కొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకై పాటుపడాలి

బాచంపల్లి సంతోష్ శర్మ

చొప్పదండి,ప్రభాతవార్త:



హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని శ్రీ బాచంపల్లి సంతోష్ శర్మ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో శుక్రవారం ఆలయ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మోపన్యాసం ప్రవచనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అన్ని ధర్మాలలో కన్నా హిందూ ధర్మం ఎంతో గొప్పదని, ఆ హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రపంచంలో అందరూ బాగుండాలని భగవంతుని ధ్యానించేది కేవలం మన భారతదేశం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మానవజన్మ శాశ్వతం కాదని, భగవంతుడే శాశ్వతమని ప్రతి ఒక్కరికి అండగా ఆ భగవంతుడే ఉంటాడని ప్రతి ఒక్కరూ భగవంతుడిని ధ్యానిస్తే అన్ని కష్టాలను ఆయనే మాయం చేసి చల్లగా చూస్తాడని అన్నారు. భగవంతుని ధ్యానం చేసుకోవడం అలవర్చుకొని హిందూ ధర్మ సంస్కృతిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనవల్లి విజయలక్షి మ్మ, భక్త మార్కండేయ యువజన సంఘం సభ్యులు ఎలిగేటి తిరుపతి, భోగ హరి కిషన్, ఎనగందుల మల్లేశం, సిరిపురం మల్లేశం, దండే లింగయ్య, దూస రాము, సిరిపురం ప్రేమ్ కుమార్ ,సిరిపురం లింగం, అనుమాండ్ల సత్యానందం, దూస రమేష్ ,గుడ్ల నరసయ్య, శ్రీనివాస్ ,వల్లాల సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కటకం భూమయ్య, కొల్లూరి ఆనందం, కొత్తపల్లి లక్ష మ్మ బాబు, భజన భక్తులు దండే రాజయ్య, చీకట్ల లచ్చయ్య, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

మల్యాల లో ఘనంగా కేటీఆర్ బర్త్ వేడుకలు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించిన అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు, అంతే కాకుండా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రామ్మోహనరావు,పోతారం,నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు,మధుసూదన్ రావు,మాజీ సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి, గడ్డం జలజ మల్లారెడ్డి కోఆప్షన్ అజార్ తో పాటు నాయకులు అనిల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ శేఖర్ ఓలపు గంగాధర్ మిట్టపల్లి దశరథం, తాటిపాముల రాజేందర్, అరుణ్, చందు రంజిత్ సురేష్, బెజ్జంకి చిన్నదుర్గయ్య, కొండ బత్తిని త్రీనాథ్, కాలికంటి స్వామి గౌడ్,బాలే సంజీవ్, మల్లారెడ్డి, ముప్పారపు అశోక్, ఉత్తంగంగాధర్, రవితేజ లు పాల్గొన్నారు.





ఐటీ రంగానికి విశేషంగా కృషి చేసిన కేటీఆర్

నేడు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఐటీ రంగం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన ఐటీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, హైదరాబాదును ఐటి హబ్ గా తీర్చిదిద్ది నేడు నిరుద్యోగులకు అనేక ఉద్యోగాలు కల్పించిన ఘనత బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కె చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కే టి ఆర్ జన్మదిన పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కేటీఆర్ పేరు మీద ముద్రించిన నోట్ బుక్స్ ను అందజేశారు. ఏనుగు రవీందర్ రెడ్డి అందించిన నోట్ బుక్స్ ను కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యంలో నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, బిసవేణి రాజశేఖర్, ఎండి అజ్జు, సీపెల్లి గంగయ్య, నరేష్ రావణ్, కొత్తపల్లి లక్ష మ్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా చొప్పదండిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన నేతలు

చొప్పదండి,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలో శుక్రవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఆ రెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ జెడ్ పి టి సి సాంబయ్య, మాజీ ఎంపీపీ రవీందర్, మాచర్ల వినయ్ కుమార్, వెల్మ నాగిరెడ్డి, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, గాండ్ల లక్ష మ్మణ్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్, బైర కన్నా, ఉసికేమల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన తూడి లచ్చన్న

చొప్పదండి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన కట్ట రాజేష్ ఇటీవల మరణించగా, నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని తూడి లచ్చన్నకు గ్రామస్తులు తెలియజేశారు. వెంటనే స్పందించిన లచ్చన్న శుక్రవారం రుక్మాపూర్ లోని రాజేశం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంతి సారపు సంపత్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ విస్తరణ గడువులోగా పూర్తి చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం దశల వారీగా చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. విటిఏడిఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్ధి పోచమ్మ ఆలయ విస్తరణ, 80 ఫీట్ల రహాదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలుతీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్చ్, తదితర తుది దశ పనులు సాధన్యమైంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం బద్ధి పోచమ్మ ఆలయ విస్తరణ పనులను, ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జీ వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహాదారి విస్తరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సందర్శనలో ఆర్డీఓ కె ఎస్ బి కుమారి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బీమ్లా, ఈఈ నరసింహా చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహశీల్దార్ జయంత్ తదితరులున్నారు.

గోదాముల నిర్మాణానికి సిద్ధం చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త:



సహకార శాఖ నేతృత్వంలో గోదాముల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఫుడక్ష కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సహకార శాఖ నేతృత్వంలో గోదాముల నిర్మాణానికి వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం సమీపంలోని తెట్టకుంట, మారుపాకలో స్థలాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. త్వరతగతిన పనులు మొదలు పెట్టి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్బన్ మండలం చింతలఠాణ ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద వేములవాడ ఆర్డీఓ, తహశీల్దార్, సబ్ రిజిస్టార్ కార్యాలయాలకు స్థల పరిశీలన చేపట్టారు. సర్వే నెంబర్, మొత్తం స్థలం విస్తీర్ణం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగతా పనులను పూర్తి చేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ కె ఎస్ బీ కుమారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహశీల్దార్ జయంత్ తదితరులున్నారు.

రామకృష్ణ జన్మదిన వేడుకలు



వేములవాడ, ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ 66వ జన్మదిన వేడుకలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమన్న ఆలయంలో ప్రత్యేక మొక్కులు, అభిషేకాలు, 66 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. వేడుకల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీదర్ మాట్లాడుతూ వేములవాడలో బిజెపి బలానికి దోహద పడుతూ ప్రజలకు అన్న అంటే నేనున్నా అంటూ అందరితో అప్యాయంగా ఉండే రామన్న నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు. కౌన్సిలర్స్ ముత్యంవంగల శ్రీను, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్, కోల కృష్ణ స్వామి, నాయకులు రేగుల మల్లికార్జున్, రేగుల శ్రీకాంత్, కటకం శ్రీనివాస్, నామాల శేఖర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంటి అంజిబాబు, బోనాల శివ, మామిళ్ల లక్ష్మీరాజ్యం, పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, బిల్ల కృష్ణ, వాసం మల్లేశం, డాక్టర్ వెంకన్న, చిక్కుడు మల్లేశం, సగ్గు రాహుల్, సత్యం, తిరుమల్ తదితరులున్నారు.

కోనరావుపేటలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.



. ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం స్థానిక వికలాంగుల పాఠశాల, గిరిజన సంక్షేమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ భూమిరెడ్డి, సర్పంచ్ స్వామి స్వామి దాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాందాల శ్రీనివాస్, గోపు పరశురాములు, చిట్నేని శివతేజ, కదేరే శ్రీనివాస్ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తీరు విద్యార్థి వ్యతిరేక విధానాలకు అద్దం

వేములవాడ, ప్రభాతవార్త:



విద్యార్థుల సంక్షేమాన్ని పక్కన పెట్టి బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్న తీరు వారి విద్యార్థి వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసాన్ని గురువారం ముట్టడించేందుకు బిజెపి నాయకులు యత్నించిన తీరును ఖండిస్తూ శుక్రవారం ప్రభుత్వ విప్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పూర్తిగా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో తమ భవిష్యత్ కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులను అకారణంగా అరెస్ట్ చేసి జైళ్లకు పంపడం దారుణమన్నారు. జైల్లో ఉన్న రాహుల్ గాంధీని కనీసం కన్న తల్లి సోనియా గాంధీ కూడా చూసేందుకు అవకాశం ఇవ్వని రీతిలో బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషియే నిదర్శనమన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలనే అర్పించిన గాంధీ కుటుంబంపై బిజెపి నేతలు చిల్లర ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూం మధు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ నాయకులపై అనవసర నిందలు వేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులున్నారు.

గురువు క్షేమం కోరి శ్రీవారి సన్నిధిలో పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:

రాజకీయాల్లో గురువు పట్ల ఉన్న గౌరవం, అభిమానంతో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర నాయకుడు, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ప్రత్యేక మొక్కు చెల్లించి, భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. తన గురువు ప్రతాప రామకృష్ణ చూపిన బాటలోనే తాము కూడా చివరి శ్వాస వరకు బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో కొనసాగుతామని కుమ్మరి శంకర్ స్పష్టం చేశారు. తన జన్మదినం పురస్కరించుకొని తన పట్ల ఉన్న అభిమానంతో తాను ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారికి ప్రత్యేక మొక్కు చెల్లించిన కుమ్మరి శంకర్‌కు ప్రతాప రామకృష్ణ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.

వేములవాడ వార్త

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పాఠశాలలో ఆశ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు, ఆశ్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూర్ణి రెడ్డి కిషోర్ గత మూడు సంవత్సరాల నుండి పాఠశాలకు వాల్ పెయింటింగ్, స్టోరీ బుక్స్, నోట్ బుక్స్ తదితర సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీతారాణి, గ్రామ ఉప సర్పంచ్ మ్యాకల జలంధర్, ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి బత్తుల వసంత్, ఉపాధ్యాయులు ప్యారం లక్ష్మినారాయణ, ఎడ్ల కృష్ణ చైతన్య, చిలుముల కవిత, వీరగోని చైతన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ముందు కేటీఆర్ జన్మదిన వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రధాన ద్వారం ముందు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనలో ఆయన కేటీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కేటీఆర్ ఆయురారోగ్యాలు కలిగి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ న్యాయవాదులు నడిగోట్ల హరికృష్ణ, నాగరాజు, సుంకపాక నవీన్, బొడ్డు గంగరాజు, పొత్తూరు జనార్దన్, మల్లేష్, అజయ్, బూర సరిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలి: చల్మెడ



వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నుండి 7వ వార్డు వరకు ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు శుక్రవారం సర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

మంథని ప్రభాతవార్త:

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని నీటి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంథనిలో రాస్తాలో రోకో నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా మంథనిలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,యూవజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, 2వ వార్డ్ కౌన్సిలర్ నూకల కమల్, ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కెక్కర్ల సందీప్,ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎన్ ఎస్ యు ఐ మండల్ అధ్యక్షులు జంజర్ల శైలందర్, ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర సోనం వాంగ్ చుక్ అనే పర్యావరణ శాస్త్రవేత్త నిరాహార దీక్ష చేస్తుంటే తన దీక్షను భగ్నం చేసి హాస్పటల్ తరలించడం జరిగిందని అన్నారు. నిరాహార దీక్షకు మద్దతుగా దేశంలోని విద్యార్థులు యువత తమకు న్యాయం చేయాలంటూ



శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై విచక్షణ రహితంగా పోలీసులు చేసిన దాడిని ఖండిస్తున్నాం అని అన్నారు. 22 లక్షల పై చిలుకు విద్యార్థులు నీట్ పరీక్ష రాసి వారి జీవితాలు అల్లకల్లోలం అవుతున్న కానీ కేంద్ర ప్రభుత్వం కనీసమైన నైతిక బాధ్యత వహించకుండా ఉద్యమాలను అణిచివేయడం సిగ్గుచేటు అని అన్నారు నీట్ పరీక్ష లీకేజ్ వల్ల 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నప్పటికీ కూడా ప్రధాని మోడీ మౌనంగా ఉండడం విడ్డూరంగా ఉందని ఎదవ చేశారు. 22 మంది విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని వారికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఎన్ టి ఏ వ్యవస్థను మొత్తం కూడా ప్రక్షాళన చేయాలని అని విద్యార్థులపై టి ఆర్ గ్యాస్ వాటర్ కెనాన్లు రబ్బర్ బుల్లెట్లు ఉపయోగిస్తూ అతి కిరాతకంగా ఉద్యమాన్ని అణిచివేయడాన్ని దారుణమైన చర్య అన్నారు.నీట్ పేపర్ లీక్ అయితే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకుండా ఉండడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యాశాఖ మంత్రిని వెనకేసుకుని రావడం విచారకరమని అన్నారు. ఎన్ టి ఏ వ్యవస్థ మొత్తం రద్దుచేసి రాష్ట్రాల స్వయం ప్రాతిపదికన పరీక్షలు నిర్వహించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని వారు అన్నారు. యువకులు విద్యార్థులు గత కొంతకాలం నుండి రాజీనామా చేయాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రధాని మౌనంగా ఉండడం విడ్డూరంగా ఉందని ఎదేవ చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు యువకులు పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ధర్మం తప్పిన ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్,నీట్ విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఆర్ల విఖిల్ తో పాటు,ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి కి గోదావరి తీరంలో పకడ్బందీ ఏర్పాట్లు

మంథని ప్రభాతవార్త:

ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని గోదావరి తీరానికి పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తుల సౌకర్యంకోసం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి ఆయన గోదావరి తీరంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పుణ్య స్నానాల కోసం మంథని మండలం నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు గోదావరి పుణ్య స్నానాలు ఆచరించడానికి వస్తారని అన్నారు. ఇక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సాన ఘట్టాలను ఏర్పాటు చేయడంతో పాటు, షవర్లు,మహిళలు



బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను సైతం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గోదావరి తీరంలో పరిశుభ్రంగా ఉండే విధంగా తీర ప్రాంతమంతా శుభ్రంగా చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లించడం జరిగిందన్నారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించి శుభ్రపరచడం జరిగిందన్నారు. తీరంలో విద్యుత్ లైట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రాత్రి సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గోదావరి ప్రాంతానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసుల సహాయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథనిలో గోదావరి తీరంలో అత్యాధునికంగా రూ. 20కోట్ల తో మహా ప్రస్థానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా ప్రస్థానంలో అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల గోదావరి తీరంలో ఉన్న మహాప్రస్థానం మాదిరిగానే మంథనిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య తదితరులు ఉన్నారు.

ఐవిఎఫ్ పద్ధతి ద్వారా పిల్లలు పూర్తి ఆరోగ్యంగా పుడతారు

ముత్తారం, ప్రభాతవార్త:

ఐవిఎఫ్ పద్ధతి ద్వారా జన్మించే పిల్లలు ఇతర పిల్లల తరహాలోనే పూర్తి ఆరోగ్యంతో ఉంటారని ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఝాన్సీ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సంద ర్భంగాసంతానలేమి, పరిష్కారాలపై ఆమె మాట్లా డారు. మన ప్రాంతంలో స్త్రీలలో 3 ప్రధాన కార ణాల వల్ల సంతానలేమి సమస్య ఎదురవుతోందని ,చిన్న వయసులోనే జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి వల్ల 20 నుండి 30 ఏళ్ల వయసు వచ్చేసరికి పిసిఒఎస్ సమస్య బాగా పెరిగిపోతోందన్నారు. 30 ఏళ్ల వరకు పెళ్లిళ్లు చేసుకోకపోవడం, ఉద్యోగ ఒత్తిడి వల్ల అం డాల క్వాలిటీతో పాటుఎగ్ రిజర్వు తగ్గిపోతోందని చెప్పారు. వీటితో పాటు ఎండోమెట్రియోసిస్, ట్యూబల్ బ్లాక్, ఫైబ్రాయిడ్స్, గర్భాశయం లోపలి పొర పలచగా మారడం, రక్తహీనత వల్ల కూడా గర్భధారణకు ఆటంకం కలుగుతోందని వెల్లడిం చారు. గర్భాశయం లోపల ఉండాల్సిన ఎండోమెట్రియం పొర బయటకు రావడం వల్ల ట్యూబ్స్ మూసుకుపోవడం, అండాశయాలపై



సిస్ట్‌లు ఏర్పడటం, వాపు వచ్చి హార్మోన్ల డిస్టర్బ్ అవుతాయని తెలిపారు.

పురుషులలో సంతానలే మికి గల కారణాలను వివరిస్తూ.. కోల్ బెల్ట్ ప్రాంతం కావడం, ఫ్యాక్టరీల వల్ల వాతావరణంలో మార్పులు, గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్, ఉష్ణోగ్రత పెరగ డం, డ్రైవింగ్ వృత్తిలో ఉండేవారు ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వృషణాలలో స్పెర్మ్ ప్రొడక్షన్, స్పెర్మ్ క్వాలిటీ దెబ్బతిం టుందని చెప్పా రు. పొగ తాగడం, మద్యం, గుట్కా, రాత్రి షిఫ్ట్‌లు, నిద్రలేమి, వ్యవ సాయంలో పురుగుల మందుల ప్రభావం వల్ల కూడా హార్మోన్లు దెబ్బతింటున్నా యని తెలిపారు. సమాజంలో ఉన్న ఈగో వల్ల మగవాళ్లు పరీక్షలకు ముందుకు రావడం లేదని, కానీ 50 శాతం కేసు ల్లో పురుషుల నుంచే సమస్యలు ఉంటున్నందున దంపతులిద్దరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పెర్మ్ కౌంట్ 16 మిలియన్ వరకు ఉంటే ఐయుఐ, 16 మిలియన్ కంటే తక్కువగా ఉంటే ఐసిఎసఐ అనే అడ్వాన్స్‌డ్ టెక్నిక్ ద్వారా ఒకే ఒక మంచి స్పెర్మ్‌ను అండంలోకి ఇంజెక్ట్ చేసి చికిత్స అందిస్తామని వెల్లడించారు.

1978 నుండి కోట్ల మంది ఐవిఎఫ్ పిల్లలు పుట్టి ఆరోగ్యంగా, చదువులో టాప్‌గా ఉన్నారని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలు భయాందోళనలు వీడి, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించి సమస్యకు పరిష్కారం పొందాలని కోరారు.

మంథని వార్త



మంథనిలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త:



టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అదేవిదంగా మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్. నాయకులు కనవేన శ్రీనివాస్, సర్పంచ్ లు కనవేనా కొమురయ్య, కరెంగుల సుధాకర్. నాయకులు కొండా రవీందర్, పుప్పాల తిరుపతి. ప్రసాద్ రావు, పెగడ శ్రీనివాస్. జంజర్ల శేఖర్. మంథని లక్షణ్, మిట్ట సత్యనారాయణ, పిల్లి సత్తయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బేగంపేట్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం రామగిరి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగేపల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన అనంతరం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... నిత్యం ప్రజల కోసం పరితపించే కేటీఆర్ ఢిల్లీలో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని హైదరాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టిన ప్రజాబాంధవుడు అని కొనియాడారు. మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఐటీ మంత్రి గా విశేష సేవలందించిన కేటీఆర్ అనేక ఐటీ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పించాడని గుర్తుచేశారు. కెసిఆర్ పాలన మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని బీఆరెస్ ప్రభుత్వంలో కేటీఆర్ మళ్ళీ మంత్రిగా నిరుద్యోగులకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, గద్దల శంకర్, రాచకొండ లక్ష్మణ్, తుమ్మల అశోక్, వీఐపీ సది, బత్తిని ప్రశాంత్, నాయకులు వేగోలపు శ్రీనివాస్ గౌడ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్, మేడగొని రాజన్న, రొడ్డ శ్రీనివాస్, ధర్మల రాజసంపత్, దామెర శ్రీనివాస్, బూరుగు రాజు, గద్దల ఓదెలు, బొంకూరి పోశం, బొంగురాల రవీందర్, బీసగోని శ్రావణ్, కొమురయ్య, ఓదెలు, రమేష్, రేండ్ల కుమారస్వామీ పాల్గొన్నారు.

మంథని లో నిరంతర భగవద్గీత పారాయణం

మంథని ప్రభాతవార్త:

చాతుర్మాసం సందర్భంగా మంథనిలో నాలుగు నెలల పాటు నిరంతరం భగవద్గీత పారాయణం చేయడానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. స్థానిక శ్రీ హరే రామ హరే కృష్ణ మఠం లో నిర్వహించడానికి ఆధ్యాత్మికవేత్త కొమురవెల్లి సునీత విజయ్ కుమార్, పార్వతి టీచర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ భగవద్గీత పారాయణం నిర్వహిస్తారు. నాలుగు నెలల పాటు నిరంతరం నిర్వహించే భగవద్గీత పారాయణం ప్రారంభం రోజు హరే రామ హరే కృష్ణ మఠంలో సామూహికంగా భగవద్గీత పారాయణం చేశారు. భగవద్గీత పారాయణం చేసే మహిళ భక్తుల కోసం ఏడు గ్రూప్ లను ఏర్పాటు చేసి ప్రతిరోజు ఒక గ్రూప్ భగవద్గీత పారాయణం చేయనున్నారు. నాలుగు నెలల పాటు నిర్వహించే ఈ భగవద్గీత పారాయణం తో మంథని పట్టణం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందనున్నది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భుజాలపైన వేసుకుని నిర్వహిస్తున్న నిర్వాహకులను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

ఆయిల్ పామ్ సాగు - ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని ధర్మపురి డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అర్చన సూచించారు. మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగుకు



అనుకూలమైన భూములు, తగిన నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటను సాగు చేయడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ మొక్కలు, సాంకేతిక సలహాలు, ఇతర అవసరమైన సహాయాన్ని అందిస్తోందని వివరించారు.అదేవిధంగా డ్రాగన్ ఫ్రూట్, జామ, బత్తాయి, నిమ్మ, బొప్పాయి వంటి ఉద్యాన పంటలతో పాటు వివిధ రకాల కూరగాయల సాగు చేపట్టడం ద్వారా రైతులు తమ ఆదాయ వనరులను విస్తరించుకోవచ్చని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ చేపడితే ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులు, మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు.పండ్లు, కూరగాయల సాగు చేసే రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ రాయితీ పథకాలు అందుబాటులో ఉన్నాయని అర్చన తెలిపారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తూ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం సమీప ఉద్యానవన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోలి గంగారెడ్డి, విస్తరణ అధికారి వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

ఆషాఢంలో గోరింటాకు.. గౌరీదేవి ఆశీస్సులకు ప్రతీక...

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు ధరించడం గౌరీదేవి అనుగ్రహానికి ప్రతీక అని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పురోహితుడు పారువెల్ల రమేష్ శర్మ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న సాంబశివాలయంలో జరుగుతున్న వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం గోరింటాకు వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ శర్మ మాట్లాడుతూ, గౌరీదేవి సృష్టించిన పవిత్రమైన చెట్టే కాలక్రమేణా కలియుగంలో గోరింటాకు పేరుతో ప్రసిద్ధి చెందిందని వివరించారు. గౌరీదేవిని భక్తితో ఆరాధించి గోరింటాకు ధరించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో సాంబశివాలయంలో మహిళల ఆధ్వర్యంలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమాభిషేకాలు నిర్వహించినట్లు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్‌కుమార్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా

మండలంలోని ఎద్దులాపూర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు సర్పంచ్ మామిడి లత అశోక్ చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందని వివరించారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు అల్లం రాజ్ కుమార్, బంధారపు మణెమ్మ, అంగన్వాడీ టీచర్ సిద్ధం శారద, ఆయా త్రివేణి చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

జూనియర్ లెక్చరర్ పోస్టు భర్తీ కి దరఖాస్తు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు జగిత్యాల జిల్లా పరిధిలోని మల్యాల మండలం రాజారం బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు జూనియర్ అధ్యాపకురాలు పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ సుష్మిత ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు సబ్జెక్టులో ఎం.ఏ,బి.ఎడ్. అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.అర్హులైన అభ్యర్థులు జూలై 29, 2026 (బుధవారం) ఉదయం 10 గంటలకు రాజారం బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ అసలు విద్యార్హతల ధృవపత్రాలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని జిల్లా కన్వీనర్ సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సర్పంచికి కథల సంపుటి అందజేత

చందుర్తి / ప్రభాతవార్త



ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, భారత ఆర్మీ జూనియర్ అధికారి డా. పెరుక రాజు తన స్వగ్రామం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచి మరాఠి మల్లిక్ కు 13వ భారతీయ భాషల అనువాద కథల సంపుటిని శుక్రవారం అందజేశారు, డా. పెరుక రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు మరింత ముందుకు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో కుంట లచ్చయ్య, పెరుక శ్రీను, మెరుపుల శంకర్, ఇరుకుల్ల సురేష్, మోహన్, సురువు జలీ తదితరులు పాల్గొన్నారు. సాహిత్య సేవతో పాటు "మైగిఫ్ట్" స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవలో విశిష్ట సేవలందిస్తున్న మైగిఫ్ట్ రూప శిల్పి డా. పెరుక రాజు సర్పంచ్ మల్లి క్ ను సన్మానించారు.

విగ్రహాలు స్టోర్‌రూమ్‌లో ఉంచడం బాధాకరం

ి పెద్దపల్లి, ప్రభాతవార్త:

కార్మికుల గౌరవార్థం రూపొందించిన విగ్రహాలు స్టోర్‌రూమ్‌లో ఉంచడం బాధాకరమని, పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను తక్షణమే పట్టణంలోని జెండా చౌరస్తాలో అనువైన స్థలంలో ప్రతిష్ఠించి ఆవిష్కరించాలని ఏ ఐ ఎఫ్ బీ టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలోని స్టోర్‌రూమ్‌లో కొంతకాలంగా వినియోగం లేకుండా ఉన్న విగ్రహాల ప్రతిష్ఠాపనపై మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపుగా ప్రజాధనంతో విగ్రహాలను తయారు చేయించారని, కానీ అధికారులు వాటిని ప్రారంభించకుండా స్టోర్‌రూమ్‌లో మూలన పడేసి దుమ్ము పట్టకునేలా ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్రమజీవులైన కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, అందుకోసం జెండా చౌరస్తా వంటి ప్రముఖ ప్రాంతంలో ఆ విగ్రహాలను ఏర్పాటు చేసి అధికారికంగా ఆవిష్కరించాలని కోరారు. అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టి విగ్రహాల ప్రతిష్ఠాపనకు పూనుకోవాలన్నారు. కార్మికులకు తగిన గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు. శ్రమను చిన్నచూపు చూడొద్దని, తక్షణం విగ్రహాలను ప్రతిష్ఠించాలని కోరారు.

రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

భూముల రీ సర్వేపై బొంకూర్ గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన నిర్వహించారు. తహసీల్దార్ ఎం.డి. మజీద్ మాట్లాడుతూ, భూ భారతి రీ సర్వే ద్వారా భూముల ఖచ్చితమైన కొలతలు నమోదు చేసి, సరిహద్దులను శాశ్వతంగా నిర్ధారించడం జరుగుతుందని,. దీంతో భూ యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు చట్టబద్ధమైన, పారదర్శకమైన భూ రికార్డులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. భూ రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ చేయడం వల్ల భూముల్ వివరాలు సులభంగా అందుబాటులో ఉంటాయని వివరించారు.గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రైతులు రీ సర్వే ప్రక్రియకు పూర్తి సహకారం అందించి, అవసరమైన భూ పత్రాలను అధికారులకు సమర్పించాలని కోరారు. ్ రైతులు నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముల్కల శిరీష-శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆవునూరి శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జీవన్, జీపీఓ తిరుపతి, వార్డు సభ్యులు ఫిరోజుద్దీన్, మహేందర్, శ్రీనివాస్, గణేష్, సుధాకర్, శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

బుగ్గారం ప్రభాతవార్త:

బిజెపి మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. మండల ఇన్చార్జ్ కట్ట మహేష్ కొమ్ము రాంబాబు ,శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో బిజెపిని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. విలాసాగరం వంశీపలువురు పార్టీలో చేరారు. శాలువాలతో సన్మానించారు ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్, ఉపాధ్యక్షులు కప్పల నరేష్, కప్పల మల్లేష్, సుంకం ప్రశాంత్, సుంకం గంగారెడ్డి సాన మల్లేశం బరతపు సంజు, చేనవెని మల్లేష్, వెంకటేష్, మోర్చాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తో కలిసి పంపిణీ చేశారు.121 మంది లబ్ధిదారులకు గాను రూ.38.25 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ నిరుపేదల వైద్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇట్టి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి మండలం,బూరుగుపల్లి గ్రామానికి చెందిన జాగటి మహేష్ గుండెపోటుతో మరణించగా మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ గుర్రపు రేఖ తన భర్త కొమురయ్యతో కలిసి శుక్రవారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. మహేష్ ఉపాధి కోసం బొంబాయి వెళ్లగా అక్కడే గుండె పోటుతో మరణించాడు.మృతుడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో తమ వంతుగా ఇట్టి సాయం అందించినట్లు ఆమె తెలిపారు.

కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, యువనేత ఎల్. కార్తికేయ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, వారి తనయుడు యువనేత ఎల్. కార్తికేయ తో కలిసి కేటీఆర్ ను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షి స్తూ, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, యువనేత ఎల్. కార్తికేయ లకు కేటీఆర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆపదలో అండగా స్నేహితులు

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సహచరుడికి చేయూత

మూడు దశాబ్దాల తర్వాత ఒక్కటైన పదో తరగతి మిత్రబృందం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పాఠశాలలో కలిసి చదివిన స్నేహం.. జీవితంలోనూ అండగా నిలిచింది. తమ మిత్రుడు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యాడని తెలిసిన వెంటనే మిగిలిన సహచరులంతా ఒక్కటయ్యారు. ఎవరి స్థోమతకు తగ్గట్టుగా వారు చేయూతనందించి రూ.70 వేల ఆర్థిక సహాయం అందజేసి నిజమైన స్నేహం కష్టకాలంలోనే తెలుస్తుంది అనే మాటను సాక్షాత్కరించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెట్పల్లి హరేందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



వైద్య ఖర్చులు పెరగడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన 1990-91 పదో తరగతి మిత్రబృందం వెంటనే స్పందించింది. ఒక్క పిలుపుతో అందరూ ముందుకొచ్చి విరాళాలు సేకరించారు. మొత్తం రూ.70 వేలను సమీకరించి శుక్రవారం ఆస్పత్రికి



వెళ్లి హరేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తూ ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకుని మునుపటిలాగే ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ సహాయ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు రూ.10 వేల విరాళం అందించగా, ఎన్ఆర్ఐ నేరెళ్ల సత్యం రెడ్డి మరో రూ.10 వేల సహాయం చేశారు. అలాగే పలువురు సహచరులు తమ వంతు సహకారం అందించి స్నేహబంధం గొప్పతనాన్ని చాటారు. సంవత్సరాలు గడిచినా తమ సహచరుడి బాధను తమ బాధగా భావించి ముందుకొచ్చిన మిత్రబృందాన్ని స్థానికులు ప్రశంసించారు. నేటి కాలంలో బంధాలు స్వార్థం చుట్టూ తిరుగుతున్నాయనే అభిప్రాయాల మధ్య అవసరంలో తోడుగా నిలిచిన ఈ సహచరులు నిజమైన స్నేహానికి చిరునామాగా నిలిచారని కొనియాడారు.

విత్తన మేళాను ఉపయోగించు కోవాలి

ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విత్తన వేళను ఉపయోగించుకోవాలనిరాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ , సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సా హంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షిత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 52 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి విత్తనం పూర్తైందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తైందని, మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంక్షోభ పరిస్థితులను అవకాశంగా మలుచుకుని భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు.జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పంటల వైవిధ్యీకరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని, వారు అమలు చేసిన కార్యాచరణను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు.కంది, పెసర, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు వరి సాగు జరగని సుమారు 38 లక్షల ఎకరాల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని, భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నందున బోరు నీటిపై



ఆధారపడిన వరి సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు.ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు. వస్త్రాల సరఫరా, వస్త్రాల కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా కుట్టు పనులు, యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను జిల్లా, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలను విద్యార్థులకు అందించాలని సూచించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి 2 జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు కుట్టు పనులను ప్రతిరోజూ పర్యవేక్షి ంచాలని, యూనిఫాంల వస్త్రాల కటింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, దాదాపు 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఆరు తడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు. జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు అన్ని రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ ఆయిల్ పామ్ తోటలు, డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం ఆగస్టులో కొంత వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు అది సరిపోదని, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వివరించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, యూనిఫాం వస్త్రాలను మండల కేంద్రాలకు సరఫరా చేయనున్నట్లు, గత రెండేళ్ల మాదిరిగా కాకుండా పాఠశాలల వారీగా వస్త్రాల కటింగ్‌ను మండల స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ టైలర్లతో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల కొలతలకు అనుగుణంగా మహిళా టైలర్లు కుట్టు పనులు చేపట్టాలని సూచించారు. కుట్టు పనులు మండల హబ్‌లలో లేదా టైలర్ల ఇళ్ల వద్ద నిర్వహించవచ్చని, ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న బటన్ హోల్, బటన్ ఫిక్సింగ్ యంత్రాలను వినియోగించి యూనిఫాంలను పూర్తిచేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.జిల్లా, మండల స్థాయిలో మహిళా టైలర్లతో కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షి ంచాలని సెర్ప్ సీఈవో సూచించారు. టిడ్కో, మఫత్‌లాల్ సంస్థల ద్వారా వస్త్రాల సరఫరాను రోజువారీగా పర్యవేక్షి ంచాలని, సరఫరాలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే రాష్ట్ర స్థాయికి తెలియజేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాంల వస్త్రాల సరఫరా, కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారాఇన్3 కుట్టు పనులు, నాణ్యత పర్యవేక్షణ తదితర ప్రతి దశను నిరంతరం పర్యవేక్షి స్తూ ఎలాంటి జాప్యం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి మినహా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతు వేదికలు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై ప్రచారం నిర్వహించి, రైతులు ఎక్కువ సంఖ్యలో వాటి సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డీఆర్‌డీఓ రఘువరన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, సీపీవో సత్యం, జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి రాజ్‌కుమార్, హార్టికల్చర్ అధికారి లత, మేప్మా ఏపీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏపీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు

మంత్రి శ్రీధర్ బాబు తల్లి పై అనుచిత వాక్యాలు తగవు

రామగిరి ప్రభాతవార్త



చట్టాన్ని గౌరవించని వారు రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని, అభివృద్ధి చూసి జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వాస్తవాలను విస్మరించి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.కళ్లు తెరిచి అభివృద్ధిని చూడాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. శ్రీధర్ బాబు ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి కనిపించడం లేదని మాట్లాడటం ప్రజలను అవమానించ డమేనన్నారు.గత రెండేళ్లలో మంథని నియోజకవర్గం లోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కోసం న్యాక్ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే జేఎన్టీయూ కళాశాల, రత్నాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ (కోకాకోలా కంపెనీ), రూ.200 కోట్లతో అడవి సోంపల్లి ఇంటర్నేషనల్ స్కూల్, గోదావరిపై వంతెన వంటి ప్రాజెక్టులు మంథని అభివృద్ధికి నిదర్శనాలని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ చట్ట ప్రక్రియకు సహకరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్ బాబు తల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఒకప్పుడు గౌరవించిన కుటుంబాన్ని నేడు లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం అవివేకమని విమర్శించారు. శ్రీధర్ బాబు కుటుంబంపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు.ఈ సమావేశం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్,మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, సుందిళ్ల లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం చైర్మన్ కొరకోప్పుల సత్యనారా యణ గౌడ్, సర్పంచులు చిందం మహేష్, కొండవేన దివ్య సుధాకర్ రొడ్డ మోనిక కుమార్ పుల్లెలభాగ్యలక్ష్మి-కొమురయ్య, ముస్కుల నరేందర్, తాండ్ర యమునా శ్రీనివాస్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ నాయక్, ఓరె సదయ్య,జాగిరి రజిత, కుంట చక్రి, గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణమూర్తి, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సెంటనరీ కాలనీ బుద్ధె సత్యనారాయణ భవన్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్, బిఆర్ఎస్ నాయకులు గీటుకు శ్రీనివాస్, దేవా శ్రీనివాస్, పూదరి సత్యనారాయణ గౌడ్, మాదరబోయిన కుమార్ యాదవ్, కాపరబోయిన భాస్కర్, అల్లం తిరుపతి బోయినపల్లి శ్రీకాంత్ రావు, గండి శ్రీనివాస్ ,వెంకటేశం, పాశం శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్, పొన్నం సదయ్య, గాండ్ల సతీష్, చేలుకల జవహర్, ఆసం తిరుపతి దామెర శ్రీనివాస్, తొట్ల శ్రీనివాస్, గీసగోనీ శ్రావణ్, కొండ సమ్మయ్య, బొంకూర్ పోశం, పూర్ణచందర్, డిష్ రవి, గద్దల శంకర్ సుద్దాల తిరుపతి, మల్యాల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టు భవిష్యత్తుకు బలం



రామగిరి ప్రభాతవా ర్త

ప్రతి నీటి బొట్టు భవిష్యత్తుకు బలమని వర్షా జలాలను సంరక్షించుదాం భూగర్భ జలాలను పెంచుదాం పచ్చని తెలంగాణ నిర్మిద్దామని ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. శుక్రవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జలసిరి పై పంచాయతీ కార్యదర్శులు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటింటికి ఇంకుడు గుంత, ప్రతీ పంట పొలానికి పంట కుంట, ప్రతీ ఊరికి ఊటకుంట నిర్మించాలని మరియూ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హ్యాండ్ పంప్స్ మరియూ మోటార్ లకు బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ లను ఏర్పాటు చేయాలని, ప్రతీ గ్రామపంచాయతీ కి మేజిక్ డ్రైన్ నిర్మాణం చేయాలనీ ప్రతీ ఊరి చివర మురికి కాలువకు డ్రైనేజీ ఎండు సోకు ఫిట్ నిర్మాణం చేయాలని సూచించడం జరిగింది. అనంతరం జలసిరి కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఎంపీ ఓ సమ్మిరెడ్డి ఆర్టబ్ల్యూఎస్ ఏఈ మధు ఉపాధి టెక్నీషియన్స్ లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్టోబర్ నాటికి తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా

ఆక్టోబర్ నాటికి తిరుమల ఆయిల్ కేం ఫ్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం కూనారం గ్రామంలో 128 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష మొక్కలు నాటారు. రైతు గిట్ల పవన్ కుమార్ రెడ్డి 17 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, సాగు విధానాలు, మొక్కల నాణ్యత, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పురోగతిపై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ బురారియాతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి రైతులకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, ఫార్మ్ వంటి నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని సూచించారు. ఆయిల్‌పామ్ తక్కువ నీటి వినియోగంతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంటగా అభివృద్ధి చెందుతోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, సీఈఓ కేశు కల్యాణ్‌కర్, ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య, కూనారం సర్పంచ్ రాజయ్య, జాఫర్‌ఖాన్‌పేట సర్పంచ్ మతి యాదగిరి జ్యోత్స్న, కూనారం, జాఫర్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన రైతులు, ఆయిల్‌పామ్ సాగుదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడొద్దు

ెపెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడొద్దని, నీట్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ డిమాండ్ చేశారు. కళాశాలల బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతమైంది. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నీట్ విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం నకిలీ పోలీసులను, గూండాలను పెట్టి అక్రమంగా లాఠీచార్జ్ చేయించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జిల్లల ప్రశాంత్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు గంప నరేష్, రాజ్ కుమార్, బాలాజీ, అభిలాష్, నవీన్, రాజు, అనిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



వేములవాడ, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను వేములవాడలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, సాయి గౌడ్, గుడిసె సదానందం, జంగిటి సంజీవ్, మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, రామకిషన్ రావు, నాగుల రాము, రాజు, పబ్బ మహేష్, రాకేష్, అసద్, ప్రేమ్ చారి, అంజత్ పాషా, ఉమర్, గుడిసె దేవరాజు, బొందిల సాయి, నిమ్మశెట్టి రాజు, కమలాకర్, భాను, భాస్కర్, సందీప్, రమేష్, విజయ్, పాషా తదితరులున్నారు.

ఆర్‌జీ1 సీఎస్పీలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త: .

....ఆర్‌జీ1 ఏరియా పరిధిలోని జీడీకే1 సీఎస్పీలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కేక్ కట్ చేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి పరిరక్షణ, కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం త్వరలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యాచరణ చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, దూత శేషగిరి, పుప్పాల రవీందర్, అప్సర్ భాష, పులిపాక శంకర్, దిడ్డి లక్ష్మణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన తిరుపతి



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామానికి చెందిన దేవునూరి శ్రీనివాస్ ఇటీవల వెన్నుపూస శస్త్రచికిత్స అనంతరం నివాసానికి రాగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే సెంటనరీకాలనీ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు పెద్ది సమ్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, సర్పంచులు చిందం మహేష్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ నాయక్, వేము కనుకయ్య,దేగరి రజిత, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆగస్టు 30 నాటికి ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ రెండు జతల నాణ్యమైన యూనిఫాంలను అందించేలా అన్ని దశల్లో పకడ్బందీ ప్రణాళికతో పనిచేసి నిర్దేశిత గడువులోగా కుట్టు పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్‌లతో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 54 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగు జరిగిందన్నారు. భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యార్థులందరికీ ఆగస్టు 15 నాటికి ఒక జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల టైలర్లు కుట్టు పనులను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా విద్యాశాఖ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కసరత్తు

మళ్లీ వేడెక్కిన బొగ్గు బెల్ట్
కాలపరిమితి వివాదంతో ఎన్నికలపై ఉత్కంఠ
మూడు ప్రధాన రాజకీయ పార్టీల దృష్టి
కార్మిక ఓట్లపై40 వేల మంది కార్మికుల తీర్పుపైనే సంఘాల భవిత

గోదావరిఖని, ప్రభాత వార్త:

.....సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలపై బొగ్గు బెల్ట్‌లో రాజకీయ, కార్మిక సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గుర్తింపు సంఘాల పదవీకాలంపై నెలకొన్న వివాదం, కేంద్ర కార్మిక శాఖకు చేరిన ఫిర్యాదులు, రాబోయే ఎన్నికలపై ఊహాగానాలతో సింగరేణి ప్రాంతమంతా ఎన్నికల వాతావరణం నెలకొంది. గుర్తింపు సంఘం హోదాను దక్కించుకోవడంతో పాటు కార్మికుల్లో తమ ప్రభావాన్ని చాటుకోవడమే లక్ష్యంగా అన్ని ప్రధాన కార్మిక సంఘాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రారంభించాయి.గత గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబర్ 27న జరిగాయి. ఈ ఎన్నికల్లో సీపీఐ అనుబంధ ఏఐటీయూసీకి చెందిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించి గుర్తింపు సంఘంగా నిలిచింది. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘంగా ఎన్నికైంది. అయితే ఎన్నికల అనంతరం గుర్తింపు సంఘాల పదవీకాలాన్ని రెండు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాలకు పెంచాలని యూనియన్లు డిమాండ్ చేయడంతో ధ్రువీకరణ పత్రాల స్వీకరణ ఆలస్యమైంది. చివరకు యాజమాన్యంతో జరిగిన చర్చల అనంతరం రెండేళ్ల కాలపరిమితికే సంఘాలు అంగీకరించి ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నాయి.ఇదే ఇప్పుడు కొత్త వివాదానికి కారణమైంది. ఎన్నికలు జరిగిన తేదీ ప్రకారం చూస్తే గుర్తింపు సంఘాల పదవీకాలం ఇప్పటికే ముగిసిందని పలు కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి. అయితే ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన తేదీ నుంచే కాలపరిమితి లెక్కించాలని సింగరేణి యాజమాన్యం భావిస్తూ ప్రస్తుత గుర్తింపును సెప్టెంబర్ వరకు కొనసాగించింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొన్ని కార్మిక సంఘాలు కేంద్ర ప్రధాన కార్మిక కమిషనర్‌ను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.సింగరేణి వ్యాప్తంగా సుమారు 40 వేల మంది శాశ్వత కార్మికులు ఓటు హక్కు కలిగి ఉండటంతో ఈ ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యం కూడా పెరిగింది. మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాల్లోని గనుల ప్రాంతాల్లో ఈ ఎన్నికల ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. కార్మిక సంఘాల బలాబలాలను నిర్ణయించడమే కాకుండా రాజకీయ పార్టీల ప్రభావాన్ని కూడా ఈ ఎన్నికలు ప్రతిబింబిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డుల పునరుద్ధరణ, కార్మిక సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలను ప్రచార అస్త్రాలుగా మార్చుకుంది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కార్మికులకు అనుకూలంగా అమలు చేస్తున్నామని వివరిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది.బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ మాత్రం సింగరేణి పరిపాలనలో అవకతవకలు, కాంట్రాక్టుల కేటాయింపు, బొగ్గు నిల్వల నిర్వహణ, కార్మిక ప్రయోజనాల నిర్లక్ష్యం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రచారం కొనసాగిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కార్మికులకు అందించిన ప్రయోజనాలను గుర్తు చేస్తూ ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.బీజేపీ అనుబంధ బీఎంఎస్ కూడా ఈసారి దూకుడుగా ముందుకు సాగుతోంది. ఖిసింగరేణి భరోసా యాత్రఖి పేరుతో కోల్‌బెల్ట్‌లో విస్తృత పర్యటనలు నిర్వహిస్తూ కార్మికులను కలుస్తోంది. కార్మికులపై ఆదాయపు పన్ను భారం తగ్గించే చర్యలు తీసుకుంటామని, కేంద్ర స్థాయిలో సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తోంది.మరోవైపు సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ తదితర సంఘాలు కూడా వేతన సవరణ, పీఆర్‌పీ, కాంట్రాక్టు కార్మికుల హక్కులు, గనుల భద్రత, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు వంటి అంశాలతో కార్మికుల మద్దతు కూడగట్టేందుకు కసరత్తు ప్రారంభించాయి.గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, బొగ్గు బెల్ట్‌లో ఎన్నికల వేడి మాత్రం రోజురోజుకూ పెరుగుతోంది. ఈసారి కార్మికుల తీర్పు ఏ సంఘానికి అనుకూలంగా ఉంటుందనే అంశం సింగరేణి రాజకీయాలతో పాటు కార్మిక ఉద్యమ భవిష్యత్తును కూడా ప్రభావితం చేయనుంది.

రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలి

. ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలి..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

నేరాల నియంత్రణలో ఎలాంటి అలసత్వానికి తావులేదని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన పరిశీలించారు. ముందుగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన డీసీపీ, అనంతరం గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, ట్రయల్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన ఆధారాలు సేకరించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో వేగం, నాణ్యత రెండింటినీ సమన్వయం చేస్తూ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం సమీక్షించాలని, సిబ్బందిపై పర్యవేక్షణ మరింత పెంచాలని సీఐలకు సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి నెల తాజా సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని డీసీపీ స్పష్టం చేశారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంతో పాటు పారదర్శక సేవల ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, సామాజిక బాధ్యతలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరించి వాటి విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 30న టాస్క్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, పెద్దపల్లి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 30, 2026న పెద్దపల్లిలోని టాస్క్ రీజనల్ సెంటర్‌లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,000 నుంచి రూ.20,000 వరకు వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అదే రోజు బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసిన అభ్యర్థుల కోసం మూడు నెలల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్కు నమోదు, ఎంపిక ప్రక్రియ కూడా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జూలై 30, 2026న పెద్దపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్‌కు హాజరై ఇంటర్వ్యూలు, నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ ప్రత్యేక జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలోపేర్కొన్నారు.

ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త మణిదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు, బాలికల జూనియర్ కళాశా లలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్చి-2026లో పదో తరగతి ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు. ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎస్ ఎస్ సి మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, ఎస్ ఎస్ సి బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. జూలై 28, 2026 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకు భూపతిపూర్ (క్రాస్ రోడ్), రాజీవ్ రహదారి, సుల్తానాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9550446246 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సమన్వయకర్త కోరారు.

నేడు రక్తదాన శిబిరం

గోదావరిఖని, ప్రభాత వార్త:

.....స్వచ్ఛంద రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా పీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో స్థానిక విట్టల్‌నగర్ 7బీ కాలనీలోని బెతేల్ దర్శన సంఘం చర్చి ప్రాంగణంలో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, ట్రస్టీ పెండ్రు డిలైట్ నతనియేల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమైన గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఒక యూనిట్ రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాలను కాపాడగలదని చెప్పారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి సేవలు, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం నిరంతరం అవసరమవుతుందని వివరించారు.ఆరోగ్యంగా ఉన్న యువతతో పాటు ప్రతి అర్హత కలిగిన వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో పాల్గొనే ప్రతి దాతకు ముందుగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్య బృందం ఆధ్వర్యంలో రక్త సేకరణ చేపడతామని తెలిపారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ తంగిళ్ళ పోచమ్మ అమ్మవారి విగ్రహం చోరీ - గ్రామస్థుల ఆందోళ న



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని చారిత్రక/ప్రసిద్ధ శ్రీ తంగిళ్ళ పోచమ్మ తల్లి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు.ఆలయ గర్భగుడిలో ఉన్న ప్రధాన అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు గుర్తించారు. సంఘటన వివరాలు:



రోజూ మాదిరిగానే పూజా కార్యక్రమాల కోసం ఆలయానికి వచ్చిన గ్రామస్థులు, గర్భగుడి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని, అమ్మవారి విగ్రహం మాయమవడాన్ని గమనించి వెంటనే గ్రామ పెద్దలకు సమాచారం అందించారు.ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి,ఆవేదనకు గురయ్యారు. తరతరాలుగా కొలుచుకుంటున్న ఆరాధ్యదైవం విగ్రహం చోరీ కావడంతో గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి.ఈ ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరించి,దర్యాప్తు ప్రారంభించారు.ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.గ్రామస్థుల విజ్ఞప్తి: ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకుని, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మరియు చోరీకి గురైన అమ్మవారి విగ్రహాన్ని క్షేమంగా వెనక్కి తీసుకువచ్చి పునఃప్రతిష్ఠించాలని గ్రామస్థులు, భక్తులు పోలీసు అధికారులను కోరుతున్నారు.ఆలయాల వద్ద భద్రతను పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డిఎస్పి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

హనుమకొండలోని ఏ ఆర్ మిలీనియం హాలులో బిఆర్ఎస్ మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య తమ్ముని కుమార్తె వేదిత నిశ్చితార్థం వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ములుగు జిల్లాలో పనిచేస్తున్న డిఎస్పి ఎదుల్ల కిషోర్ కుమార్ తమ్ముని కుమారుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న తెలంగాణ ఎస్సై, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం, కోడం స్వామి, జిలకర మోహన్, పూరెల్ల మల్లికార్జున్, ఎద్దుల్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోతున్న నూతన వధూవరులను ఆశీర్వదించారు.

విజయరమణా రావు కు ఘన సన్మానం



జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు మంత్రి పదవి వచ్చిన సందర్భంగా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ రమణా రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాడి మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపెల్లి సంతోష్,దాడి శ్రీనివాస్, ఆకుల నిశాంత్,గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన, , ఈర్లపూడి గిరిజన గ్రామంలో రక్త పరీక్షలు,,



రఘునాధపాలెం జూలై 23 ప్రధాన వార్త

: గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ నియంత్రణ పై గిరిజనులను చైతన్యపరిచి అవగాహన కల్పించారు, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గిరి గిరి గ్రామంలో రక్త పరీక్షలు నమూనాలు సేకరించారు, వై ఆర్ జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి అంటువ్యాధికాదని ఎవరు భయపడవద్దని సూపర్వైజర్ కర్లకుండ నరేష్ బోరించారు, ఈ సందర్భంగా జరిగిన శిబిరానికి వై ఆర్ జి హెయిర్ లింక్ వర్కర్ బి నాగేంద్ర పర్యవేక్షించారు, నాలుగు రకాలు సురక్షితం, లైంగిక సంబంధం, కలుషిత సూదులు, కలుషిత రక్తమార్పి డి, హెచ్ఐవి అనేది తల్లిదండ్రుల నుంచి పుట్టిన బిడ్డలకు వ్యాధి సోకుతుందని అవగాహన కల్పించారు, ప్రభుత్వ మందులు వాడుతున్న వారికి ప్రభుత్వం ద్వారా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు రూ 7000 పెన్షన్ సదుపాయం వర్తిస్తుందని తెలిపారు, ఎయిడ్స్ అనేది చాప కింద



నీరులా విస్తరిస్తుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వై ఆర్ జి లింక్ వర్కర్ బక్క నాగేంద్ర, ఏఎన్ఎం నాగమణి, ఎం ఐ హెచ్ ఓ సాహితీ, పంచాయతీ కార్యదర్శి ఈశ్వర చారి, మంచుకొండ పీహెచ్సీ ల్యాబ్ టెక్నీషియన్, యాకూబ్, ఆశ వర్కర్లు, శారద, రమాదేవి తదితరులు పాల్గొన్నారు,

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం.. మడ్డి సాయికిషోర్ గౌడ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని యువ నాయకుడు మడ్డి సాయికిషోర్ గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు న్యాతరి సంపత్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మడ్డి సాయికిషోర్ గౌడ్, కల్వల ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మడ్డి సాయికిషోర్ గౌడ్ రూ.3,000, కల్వల ప్రభాకర్ రూ.2,000 చొప్పున మొత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా, కష్టసమయంలో అండగా నిలిచి తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. సమాజంలో మానవత్వం, పరస్పర సహకారమే గొప్ప సంపద అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాతరి లచ్చయ్య, రమేష్, నరేష్, అనిల్, రామకృష్ణ, అజయ్, రంజిత్, కార్తీక్ తదితరులు పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

మల్లన్న సన్నిధిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.

. ఓదెల,ప్రభాతవార్త:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఓదెల మండల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ కేటీఆర్ జన్మదినం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం కేటీఆర్ పిలుపునిచ్చిన ఖిగిఫ్ట్ ఏ స్మైల్‌ఖి కార్యక్రమంలో భాగంగా తన తల్లి కీర్తిశేషులు గంట కొమరమ్మ స్మారకార్థం నిర్వహిస్తున్న గంట కొమరమ్మ ట్రస్ట్ తరఫున రూ.50 వేల విలువైన ఎయిర్ కండిషనర్ (ఏసీ) ని ఆలయ ఈవో సదయ్యకు అందజేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి భక్తులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ, మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తన శక్తి మేరకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆలయాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే కేటీఆర్ ఆశీస్సులతో పేద ప్రజలకు మరింత సేవ చేసేందుకు ముందుకు సాగుతామని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు కనికిరెడ్డి సతీష్, గ్యారవేన విజయ-నాగరాజు, మధ్యవేన రవి యాదవ్, జీల రాజు యాదవ్, మాజీ ఆలయ చైర్మన్ మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆరెల్లి మొండయ్య మాజీ ఎంపిటిసిలు శనవేణి మొండయ్య,ఐరెడ్డి కిషన్ రెడ్డి రౌతు జలపతి,పార్టీ సీనియర్ నాయకులు శ్రీమంతుల సదానంద్, బోడకుంట నరేష్, పోతుగంటి రాజు, చింతం వెంకటస్వామి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ముప్పు రాకేష్, తీర్థాల కుమార్, పోలోజు రమేష్,మాట్ల సదయ్య, గిద్దమరి రమేష్, జీడి శివరాజ్, సూత్రాల శ్రావణ్, గడ్డం శ్యామ్,రాచర్ల కుమార్, మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీ సందర్శన, పలు అభివృద్ధి పై సమీక్ష. జడ్పీ సీఈవో కె నరేందర్.

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా పరిషత్ సీఈవో కె. నరేందర్ శుక్రవారం ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ అనిల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీ సీఈవో మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), పీఆర్ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, విబిజి రామ్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.